ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం | కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీవార్తలతో వెలువడుచున్నది | తప్పక చదవండి

ఉదయం ...

విజయవాడ
మంగళవారం
21-5-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 49
పుటలు : 4
వెల : 18 పైసలు

ఆంధ్ర పత్రిక దినపత్రిక చందా రేట్లు
దినపత్రిక — 0—18 పైసలు
(ఆదివారంనాడు వెలువడు పత్రికకూడా 18 పైసలే)

	వీలంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరమునకు —	రు. 62—80	70—00
ఆరు మాసములకు—	రు. 31—40	35—00
మూడు మాసములకు—	రు. 16—20	18—00
1 మాసమునకు —	రు. 5—40	—

అధిష్ఠానవర్గం ఆదేశం పాటించాలని బీహార్‌లో అసమ్మతి వర్గీయుల నిర్ణయం

"మరి పోస్టేజీ ధరలు ప్రమోషన్ చేస్తున్నారు గా, వాటితో పాటే యిదీ!"

పాట్నా, మే 20 : బీహార్ కాంగ్రెస్ శాసనసభాపక్షం నాయకత్వం నుంచి ముఖ్య మంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్‌ను తొలగించే విషయం పరిశీలనకు వాయిదా వేయాలని అసమ్మతి వర్గీయులు, మంత్రివర్గీయుల సంఘటన సభ్యులు నేడు నిర్ణయించారు.

పార్టీ సమావేశం వాయిదా వేయాలన్న కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆదేశాన్ని ఉల్లంఘించరాదని వీరు భావించారు.

అసమ్మతి వర్గీయుల నాయకులలో ఒకడైన శ్రీ నాగేంద్ర జా పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ అనుకున్న ప్రకారం కాంగ్రెస్ శాసన సభ్యులు నేటి సాయంత్రం సమావేశమవుతారని అయితే నాయకత్వం మార్పును గురించి చర్చించరని చెప్పారు.

కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంలో చర్చలకు ఢిల్లీ రావలసిందిగా చేశియాంగ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షితు రాష్ట్రనాయకులకు పంపిన ఆహ్వానాన్ని గురించి చర్చించడం జరుగుతుందని ఆయన అన్నారు.

నేటి ఉదయం వారు మాజీ విద్యామంత్రి శ్రీ విద్యాకేవి గృహంలో సమావేశం జరిపారు. 50 మందికి పైగా కాంగ్రెస్ శాసన సభ్యులు నిన్న, నేడు ముఖ్యమంత్రి శ్రీ గఫూర్‌ను కలుసుకొని, తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి చంద్రశేఖర్ యాదవ్ ఆదేశాన్ని ధిక్కరించి పార్టీ సమావేశం ఏర్పాటు చేయాలని తలపెట్టిన వారి ప్రయత్నాన్ని కూడా వీరు వ్యతిరేకించారు.

అసమ్మతి వర్గీయులు, మంత్రి వర్గీయులు కొందరితో ఏర్పాటు చేసుకున్న పాట్నా పట్ల అసమ్మతివర్గ నాయకుడు మాజీ మంత్రి శ్రీ రామ్‌ప్రసాద్‌సింగ్ తీవ్ర వ్యతిరేకత తెలిపారు. ఆయన నేటి ఉదయం శ్రీ గఫూర్‌ను కలుసుకొని తన అభిప్రాయాలు తెలియజేశారు.

సంయుక్త అరబ్ అమీరాత్ దేశాల పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ మసనంబాద్ అలీ ఒక్లాబా మే 17 న న్యూఢిల్లీలో ప్రధానమంత్రి శ్రీమతి గాంధీని కలుసుకున్నారు.

కల్తీసారా త్రాగినమృతులసంఖ్య:27కు పెరుగుదల

గుంటూరు మే 20: నేడుసారం మధ్యాహ్నానికి మరి ఇద్దరు మరణించడంతో నెలవద్దనూడి కల్తీ సారా విషాద సంఘటనలో మృతుల సంఖ్య 27కు పెరిగింది.

ఇంకా 27 మంది గుంటూరు జనరల్ ఆసుపత్రిలోను, లయిదుగురు మంగళగిరి ఆసుపత్రిలోను చికిత్స పొందుతున్నారు.

అధికార సమాచారం ప్రకారం ఈ కల్తీ సారాను తాగి 200మంది త్రాగారని, వీరిలో 150మంది నెలవద్దనూడి, రాజేపల్లి, రవేంద్రపాడు, నెలపాడు గ్రామాలవారని అధికార సమాచారం చేరిందని హైదరాబాదు నుంచి ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి వ్రాస్తున్నారు.

కల్తీ సారాన్ని అమ్మారని స్థితికి గురి అయిన 62 మందిని మంగళగిరి ఆసుపత్రికి తీసుకువచ్చారు. వీరిలో 31 మందిని చికిత్స కొరకు గుంటూరు ఆసుపత్రికి తరలించారు.

రాష్ట్ర నేర పరిశోధక శాఖ సి.ఐ.డి.కు చెందిన పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు ఈ సంఘటనపై దర్యాప్తుకు ఇదివరకే మంగళగిరి వెళ్లారు. ఈ సంఘటనను గురించి పూర్తి దర్యాప్తునకు ఐ. జి. సి. ఇదివరకే ఉత్తర్వులు చేశారు.

బాధితులకు సహాయార్థం అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు. గుంటూరునుంచి మంగళగిరికి డాక్టర్ల బృందాన్ని పంపారు. మరణాలు సంభవించకుండా చూడడానికి వైద్యులు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు.

హైదరాబాదు నగరంలోని సారా కంట్రాక్టర్లకు మంగళగిరి ప్రమాదానికి సంబంధం వున్నదేమో తెలుసుకొనడానికి పోలీసులుదర్యాప్తు చేస్తున్నారు.

మన రాష్ట్రంలో రెండు సంవత్సరాలలో సంభవించిన కల్తీసారా విషాద సంఘటనలో ఇది మూడవది. మొదటిది కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో జరిగింది. రెండవది వల్గోలు జిల్లా సూర్యాపేటలో సంభవించింది.

రాష్ట్రప్రభుత్వ ప్రతినిధి హైదరాబాదులో మాట్లాడుతూ, ఈ దుస్సంఘటన గూర్చి మెజిస్ట్రేటు దర్యాప్తుకు గుంటూరు జిల్లా కలక్టరు ఉత్తర్వు చేసినట్లు చెప్పారు.

ఈ సంఘటన సంచలనంగా పోలీసులు ఇంకా ఎవ్వరినీ అరెస్టు చేయలేదన్నారు.

ఈ సారాను నెంటనే పరీక్షచేయించి నివేదిక పంపమని రాష్ట్రప్రభుత్వం గుంటూరుజిల్లా కలక్టరును ఆదేశించిందని కూడా ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

మంగళగిరికి పోలీసు ఐ. జి.

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, మే 20 : శ్రీ అబ్దుల్ సలాంఖాను పోలీస్ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ అనిల్‌డే రాష్ట్ర ఎక్సయిజు కమిషనర్ గుంటూరుజిల్లా మంగళగిరిలో సంభవించిన కల్తీసారా ప్రమాదంగురించి దర్యాప్తు చేయడానికి నేటి ఉదయం ఇక్కడనుంచి బయలుదేరి వెళ్ళారు.

ఇక్కడికి చేరిన అధికార సమాచారం ప్రకారం ఈ కల్తీసారా ప్రమాదంలో మృతుల సంఖ్య 26 కు చేరింది. మరి 35 మంది చికిత్స పొందుతున్నారు.

జిల్లాకలక్టరు డిప్యూటీ ఐ. జి. పోలీసు సూపరింటెండెంటు ప్రస్తుతం మంగళగిరి మకాంలో వుండి ఈ ప్రమాదంగురించి దర్యాప్తు చేస్తూ ఎంతమందికి ప్రమాదం సంభవించింది తెలుసుకుంటున్నారు.

సారాలో కల్తీ : అధికారి భావన

స్వకీయ విలేఖరి

గుంటూరు, మే 20: రాష్ట్ర ఎక్సయిజు కమిషనర్ శ్రీ అనిల్‌డే, డి. ఐ జి. శ్రీ ఎం. ఎ. ఎస్. ఖాన్, ఎస్. పి. శ్రీ ప్రభాకర రావు గార్లతో కలసి మంగళగిరి ప్రాంతాలకు వెళ్ళి కల్తీ సారా దుస్సంఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకొని ఇక్కడకు వచ్చారు.

ప్రభుత్వం నస్సయి చేసే సారాలో ఎలాంటి విషం లేదని, కంట్రాక్టర్లు హైదరాబాద్ నుంచి రెక్టిఫైడ్ స్పిరిట్ పేరుతో డబ్బాలలో తెచ్చి, కల్తీ చేస్తున్నారన్న అనుమానం కలదని శ్రీ డే ఇక్కడ చెప్పారు.

కల్తీ సారా త్రాగిన వారిలో గుంటూరు ఆసుపత్రిలో 27 మంది, తెనాలిలో 7 గురు మంగళగిరిలో 5 గురు కొలుకుంటున్నారు.

చనిపోయినవారు 27. (తుళ్ళూరులో నిన్న ఒకరు చనిపోయారు) పోలీసువారు 2వేల లీటర్లు సారాను స్వాధీనం చేసుకున్నారు. సి.బి.సి.ఐ.డి.వారు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ ప్రగడ విమర్శ

విజయవాడ, మే 20: ఈ ప్రమాదాన్ని గురించి పి. సి. సి. కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ఒక ప్రకటన చేస్తూ సూర్యాపేట ఉదంతం తర్వాతనైనా కల్తీ సారాను నిరోధించక పోవడం దురదృష్టకరమని అన్నారు. అధిక లాభాల కోసం ప్రాణాలు తీసే వీవనైనా చేయటానికి సిద్ధపడుతున్న పెట్టుబడిదారులను కటినంగా శిక్షించాలని ఈ కల్తీని నిరోధించటానికి కట్టుదిట్టమైన చర్యలు తీసికోవాలని కోరారు.

—:o:—

మద్రాసు, మే 20: తమిళనాడు వృత్తంత్ర పార్టీ సర్వసభ్యసమావేశం జూన్ రెండవ ఇక్కడ జరుగుతుంది. దేశంలో రెండు పార్టీలపద్ధతి స్థాపన చర్చనీయాంశంగా వుంది.

ఫ్రెంచి అధ్యక్షుడుగా జిస్కార్డ్ డిస్టాంగ్ ఎన్నిక

పారిస్, మే 20 : ఫ్రెంచి అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. అధికార పార్టీకి చెందిన వలెరీ జిస్ కార్డ్ డిస్టాంగ్ ఎన్నికైనారు.

ఈయనకు, సోషలిస్టు పార్టీ అభ్యర్థి అయిన ఫ్రాంకోయిస్ మిటిరాండ్‌కు మధ్య తీవ్రమైన పోటీ జరిగింది.

పర్యిపు జరిపారో ఏ దేశంలోను ఇంత వరకు ఇంత తీవ్రమైన పోటీ జరగలేదు వోట్ల మెజారిటీ తెలుపుతున్నాయి.

డిస్టాంగ్‌కు 13,214,648 వోట్లు, మిటిరాండ్‌కు 12,842,834 వోట్లు వచ్చాయి. డిస్టాంగ్‌ను మిటిరాండ్‌కు బలపరచగా, మిటిరాండ్‌ను కమ్యూనిస్టు పార్టీ బలపరచింది. గెలిచిన అభ్యర్థికి 50.7 శాతం వోట్లురాగా, మిటిరాండ్‌కు 49.3 శాతం వోట్లు లభించాయి.

ఫ్రెంచి అధ్యక్షపదవికి ఎన్నికైన జిస్‌కార్డ్‌డిస్టాంగ్ మరి పది రోజులలో అధికారాన్ని చేపడతారు అంతవరకు తాత్కాలిక అధ్యక్షుడైన అలెనుపోహారు అధికారాన్ని కొనసాగిస్తారు.

నిన్న జరిగిన ఎన్నికలో డిస్టాంగ్‌ప్రాన్సుకు 20ఏ అధ్యక్షుడైనారు. ఈయనను మితవాదులు సెంట్రిస్టులు బలపరచారు.

దక్షిణాదిని ఆధునిక బియ్యం మిల్లులు

మద్రాసు, మే 20 : దక్షిణ మండలంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో నాలుగేసి, కేరళలో ఒకటి భారత ఆహార సంస్థవారు నిర్వహిస్తున్న గంటకు నాలుగు టన్నుల చొప్పున ఉత్పత్తి చేయగలిగిన తొమ్మిది ఆధునికమైన బియ్యం మిల్లులు ప్రాథమిక చిక్కులను అధిగమించినవని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కె. జి. సుకుమారన్ విలేఖరులకు చెప్పారు.

ఈ మిల్లులలో నెలకు 1500 టన్నుల వడ్లు మరపట్టవచ్చు. అవసరాన్ని బట్టి ఇంతకు మించి కూడా ఆడవచ్చు. కేరళకు అవసరమైన ఉప్పుడు బియ్యాన్ని కూడా వీనికి తయారు చేయవచ్చు.

ఆడిడ్లను 120 డిగ్రీల వేడిగాలితో ఎండబెట్టడానికి అవసరమైన ఏర్పాట్లు తంజావూరు జిల్లాలో ఉన్నాయి. దీనివల్ల రెండు వర్షం మూడు గంటలలో ఆరు టన్నులవడ్లను ఎండబెట్టవచ్చు. నాణ్యం చెడకుండా తక్కువ ఖర్చులో ఈ పద్ధతిని అనుసరించి పూర్తి ప్రయోజనం పొందవచ్చు. ఉప్పుడుబియ్యం తయారీకి కూడా ఈ పద్ధతి ఉపయోగపడుతుంది.

మంత్రివర్గం రాజీనామాకు కేరళ ప్రతిపక్షాల సూచన

కొచ్చిన్, మే 20 : కేరళలోని అయిదు ప్రతిపక్షాలు సి.పి.ఎం, కేరళ కాంగ్రెస్, సోషలిస్టుపార్టీ, కేరళ సోషలిస్టుపార్టీ, కర్షక తొజిలాలి పార్టీల సంయుక్త కార్యవరణ సంఘం గతరాత్రి ఇక్కడ సమావేశమై రాష్ట్రంలోని మిశ్రమమంత్రివర్గం తక్షణమే రాజీనామా చేయాలని కోరుతూ తీర్మానించింది.

దాని కన్వీనరు, సోషలిస్టుపార్టీ చెయిర్మన్ శ్రీ విశ్వంబరన్ విలేకరులతో మాట్లాడుతూ ఆరుగురు ముస్లిం లీగు సభ్యుల మద్దతు ఉపసంహరణతో అధికారంలో వున్న ఫ్రంట్ మంత్రివర్గం శాసనసభలో మెజారిటీని కోల్పోయింది కనుక రాజ్యాంగరీత్యాను నైతికంగాను అధికారంలో వుండే హక్కును కోల్పోయిందన్నారు. వారింకా పదవులలో కొనసాగితే ప్రజాస్వామ్యానికి ద్రోహం చేయడం కాగలదన్నారు.

శ్రీ ఆంటోనీ ప్రకటన

తిరువేంద్రం, మే 20 : కె. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంటోనీ కేరళలో మిశ్రమ పక్షం ప్రభుత్వానికి మార్పు లేదనీ, అది కొనసాగాలని తాము కోరుతున్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర నాయకులతో సమావేశాలు జరిపిన్నిమిత్తం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, కొత్త మిశ్రమ పక్షం ఏర్పాటు లేదా ఇతర పార్టీలకు అవ్వారు సంగతి తమ పరిశీలనలోకి రాలేదన్నారు. ఇప్పటి మిశ్రమ పక్షం ప్రతి పదిక విచ్ఛిన్నమైనదని మార్క్సిస్టు పార్టీ పక్షనేత వాదనతో బలంలేదన్నారు. మిశ్రమ పక్షానికి కమిటీ కార్యక్రమం కలదని దానిమీద అభిప్రాయభేదాలు రాలేదని కూడా వివరించారు. రైల్వే సమ్మెనంటి అఖిల భారత నాయకులపై నిధిన్నాభిప్రాయాలవల్ల మిశ్రమ మంత్రివర్గానికి భంగం కలగదన్నారు.

తిరువేంద్రం, మే 20 : వాయునాడులోని 50 కాఫీ ఎస్టేట్లు మూతపడ్డాయి. 8 వేల మంది కార్మికులు నిరుద్యోగులైనారు.

విరసం కార్యదర్శి శ్రీ మధుసూదనరావు అరెస్టు

తిరుపతి, మే 20: శ్రీ మధుసూదనరావు విరసం కార్యదర్శిని పోలీసులు తీసుకు వెళ్లారని, కారణం చెప్పలేదని, ఆయన ఎక్కడ వున్నదీ తెలియదని విరసం కార్యవర్గసభ్యుడు శ్రీ కె. వి. రమణారెడ్డి ఒక ప్రకటనచేశారు.

—:o:—

శ్రీ నమశ్శివాయ అరెస్టు

మద్రాసు మే 20: శ్రీ ఎం.నమశ్శివాయ రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ సంఘం సభ్యుని ఆంతరంగిక భద్రతా చట్టం కింద పోలీసులు నేడు కస్టడీలోకి తీసుకున్నారు. దక్షిణ ప్రాంతీయసంఘానికి చెందిన శ్రీ కుప్పుస్వామి శ్రీ గోపీనాథన్‌ను కూడా అరెస్టు చేశారు. వీరితో చేర్చి రైల్వే సమ్మె సందర్భంలో తమిళనాడులో అరెస్టుల సంఖ్య 1903 కు పెరిగింది.

అణుశక్తి పరీక్షలకు మూడేళ్ల క్రితమే భారతప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే20 : శాంతియుతప్రయోజనాల నిమిత్తం అణుశక్తి పరీక్షలు జరపాలన్న నిర్ణయం భారత్ మూడేళ్ల క్రితం తీసుకున్నట్లు రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్‌రాం నిన్న ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

భారత్ తన అణుశక్తిని సైనిక ప్రయోజనాల కొసం ఎన్నడూ వినియోగించబోదని, ఇది తమ వినియోగం కొసం కాదని మన సైనిక దళాలకు తెలుసునని ఆయన అన్నారు.

పాకిస్తాను అణ్వస్త్రాలను సంపాదించడానికి గల అవకాశాలను, శాంతియుత ప్రయోజనాల కోసం భారత్ అణుశక్తి పరీక్ష జరపడానికి ఎలాంటి సంబంధం లేదని ఆయన అన్నారు.

ఇంజనీరింగ్ ప్రయోజనాల కొసం అణుశక్తి పరీక్షలను ప్రభుత్వం నిర్వహించగలదని 1971 జూలైలో ప్రధానమంత్రి అణుశక్తి శాఖకు చెందిన పార్లమెంటరీ సంప్రదింపు సంఘానికి తెలిపారని శ్రీ జగ్జీవనరాం చెప్పారు.

విషాహారం తిన్న 79 మంది ఆసుప తిపాలు

పూనా, మే 20 : ప్రభుత్వ రిజర్వు పోలీసు కేంద్రం దీక్షితులు 79 మందిని ఆసుపత్రిలో చేర్చారు. వీరు విషాహారం తిన్నట్లు అనుమానం తగిలింది.

వీరు జ్జాజా రొట్టె, పప్పు పదార్థం తిన్నారు. తిన్న తరువాత వాంతులు లాగా లేదన్నారు. కొందరు వాంతులు చేసుకోవడం మొదలుపెట్టారు అని పోలీసు సమాచారం తెలియజేస్తున్నది. 79 మందికి ప్రమాదం లేదని చెప్పారు. చికిత్స చేసి పంపివేశారు.

భూగర్భంలో అణుశక్తి పరీక్ష: భారత్ దే ప్రథమ స్థానం

బొంబాయి, మే 20 : భూగర్భంలో అణుశక్తి పరీక్ష జరిపిన ప్రథమదేశం భారత్ అని భారత అణుశక్తి సంఘం అధ్యక్షుడు డాక్టరు హెచ్.ఎన్. సేత్నా నిన్న ఇక్కడచెప్పారు.

నాతాపరణంలో రేడియో ధార్మిక శక్తిని సంపాదించడం మనకు ఇష్టంలేని కారణంగా భూగర్భంలో అణుశక్తి పరీక్షను నిర్వహించినట్టు ఆయన తెలిపారు.

ఈ అణుశక్తి ప్రయోగం ద్వారా అణుశక్తి దేశాల క్లబ్‌లో భారత చేరడాన్ని గురించి వీరావేమనుకుంటున్నారనిప్రశ్నించగా,డాక్టరు సేత్నా సమాధానమిస్తూ, ఇది శాంతియుత ప్రయోజనాలకు ఉద్దేశించిన ప్రయోగమని అణ్వస్త్రరాజ్యాలక్లబ్‌లోచేరడం అంటే, అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయడం అయినపక్షంలో మనం ఆ పని చేయలేదని అన్నారు. శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగానికి మనం కట్టుబడి ఉన్నామని, మనప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఈ విషయం పదేపదే స్పష్టం చేశారని ఆయన చెప్పారు.

భూగర్భంలోమనం జరిపిన అణుశక్తిపరీక్ష ఏ ఒక్కరి ఘనత కాదని, సమిష్టి కృషి ఫలితమని ఆయన అన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం: కాంట్రాక్టర్ అరెస్ట్

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 20: గుంటూరు జిల్లాలో కల్తీ సారా తాగి మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రు. 200 ం చొప్పున కలెక్టరు విరాళం ప్రకటించారని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇవాళ ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

6 గ్రామాలలో 230 మంది కల్తీసారా తాగారని 78 మంది ఇంకా ఆసుపత్రిలో ఉన్నారని ఆయన చెప్పారు.

రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ అనిల్ డే, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సలాంఖాన్ ఈ సంఘటన జరిగిన ప్రదేశాలకు వెళ్లి ముఖ్యమంత్రికి తమ నివేదికలను అందజేశారు. ఇది చాలా విచారకరమైన సంఘటన అనీ, ఈ సారా పంపిన కాంట్రాక్టరును పోలీసులు అరెస్టు చేశారనీ ఆయన తెలియజేశారు.

భారత్ అణుశక్తి పరీక్ష : న్యూయార్క్ టైమ్స్ విమర్శ

నూఢిల్లీ, మే 20 : భారత శాస్త్రీయ విజయాలను, ఆహార, జనాభారంగాల్లో దాని వైశాల్యాలతో పోలుస్తూ, భారత జరిపిన అణుశక్తి ప్రయోగాన్ని న్యూయార్క్‌టైమ్స్ అపహాస చేసింది. అయితే ప్రపంచంలో అణ్వస్త్రాలను వ్యాప్తికి అగ్రరాజ్యాలదే బాధ్యత అని విమర్శించింది.

భూగర్భంలో జరిపిన అణ్వస్త్ర పరీక్ష వల్ల భారత్ గర్వపడడాన్ని ఈ పత్రిక సంపాదకీయంలో విమర్శిస్తూ, 60 కోట్ల మంది బారతీయులు దారిద్ర్యంతో ఉండగా, శక్తివంతమైన దేశం కావాలన్న వ్యామోహంతో అధికమైన వనరులను వ్యయం చేయడం జరిగిందని పేర్కొన్నది.

అధికారభాష: రాష్ట్రప్రభుత్వ వైఖరిపై వావిలాల వ్యాఖ్య

చిత్తూరు, మే 20: తెలుగును రాష్ట్రములో అధికార భాషగాను, బోధనా భాషగాను వ్యాయస్థానాలలో ఉపయోగించే భాషగాను ప్రవేశపెట్టడానికి గల మార్గాల గురించి చర్చించేందుకు రాజ్యభాషా ప్రచారసమితి నిన్న ఇక్కడ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

అధికారభాషా సంఘం అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సభకు అధ్యక్షతవహించారు.

దీపాలు మాజీగవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగారు మాట్లాడుతూ ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన దైనందిన కార్యకలాపాలలో తెలుగును వినియోగించవలసిన అవసరాన్ని జాతీయ భాష అయిన హిందీని అభ్యసించవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. స్వయంపాలిత ప్రతిపత్తి సమస్యను లేవదీస్తున్నందుకు తమిళనాడును ఆయన విమర్శించారు. పిల్లలను ఇంగ్లీషు కాన్వెంటులలో చేర్పించే దొరతనిని కూడా ఆయన విమర్శించారు.

సమితి కన్వీనరు శ్రీ రాఘవయ్య సమితి లక్ష్యాలను వివరించారు. చిత్తూరు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ రామస్వామి రెడ్డి కూడా మాట్లాడారు. శ్రీ వావిలాల తమ అధ్యక్షోపన్యాసంలో ప్రభుత్వ పాలనలో తెలుగును మనం వినియోగించడం లేదని, అందుచేత సాంకేతికంగా చూస్తే మనం భాషా రాష్ట్రాన్ని సాధించలేదని అన్నారు. సదస్సు కార్యదర్శి శ్రీ డి. శ్రీనివాస అయ్యంగారు వేపు తిరిగి శ్రీ వావిలాల యిలా చెప్పారు:

"ప్రభుత్వం పరస్పర విరుద్ధంగా వ్యవహరిస్తోంది. ఉద్యోగరంగంలో అధికార భాషగా తెలుగును ఉపయోగించాలని ప్రభుత్వం ఆదేశించింది. అదే సమయంలో న్యాయస్థానాలలో ఇంగ్లీషు, తెలుగు, తమిళ భాషలను కూడా ఉపయోగించేటట్లు చేస్తోంది. ఇది నాలుగు గుర్రాలు కట్టిన రథాన్ని నాలుగు గుర్రాలు నాలుగు వేపులకు లాగినట్లు వున్నది. రాష్ట్రంలో ఆంగ్లంలో బోధన జరిపే పాఠశాలలు వుండకూడదు. విదేశీ భాషను దేనినయినా ఆరు మాసాలలో నేర్చుకోవచ్చు. అందుచేత తెలుగు బోధనా భాషగా వుండడం వల్ల ఉన్నత విద్యాభ్యాసం దెబ్బతినదు."

శ్రీ పి. రాజగోపాలాచార్యులు స్వాగతం పలికారు. స్వ.వి

—:o:—

అహమదాబాద్, మే 20 : మరాట్వాడా ఉస్మానియా సంస్థలో వాయిదా పడిన యూనివర్సిటీ వ్రాత పరీక్షలు జూన్ 24 నుంచి ప్రారంభం కానున్నవి. 82 కాలేజీలలోని 75 వేల మంది విద్యార్థులు ఈ పరీక్షలలోపాల్గొనవలసి ఉంది.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 20 : విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 104 డిగ్రీలు. (ఫారన్‌హీట్).

త్వరలో సర్కార్ ఎక్స్‌ప్రెస్ నడపడానికి ఏర్పాట్లు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, మే 20 : దక్షిణ మధ్య రైల్వేలో రైళ్ల రాక పోకలపై సమ్మె ప్రభావం ఏ మాత్రంలేని ధృష్ట్యా త్వరలోనే సర్కార్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా నడపడానికి నట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు విలేకరులతో చెప్పారు.

మిగిలిన అన్నిరైళ్లు కూడా త్వరగా ప్రవేశపెడతామని కూడా తెలియజేశారు. ప్రస్తుతం 200 పాసింజరు రైళ్ల నడుస్తున్నాయన్నారు.

గుంతకల్లు డివిజనులో 14.6 శాతం నాలైరుడివిజను 14 శాతం సికింద్రాబాదు డివిజనులో 10 శాతం మాత్రమే ఉద్యోగులు విధులకు ప్రస్తుతం హాజరు కావడంలేదని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. అరెస్టులయిన సమ్మెదారులు ఇతరుల సంఖ్య 936 కు పెరిగింది.

మద్రాసు నుంచి హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్

మద్రాసు, మే 20 : మద్రాసు నుంచి మద్రాసు— హైదరాబాదు ఎక్స్‌ప్రెస్, మద్రాసు—టాటానగర్ ఎక్స్‌ప్రెస్ సవరించిన వేళలప్రకారం వేటినుంచి నడుపుతున్నట్టు దక్షిణరైల్వే అధికారులు ప్రకటించారు.

అలాగే బెంగుళూరుకు కూడా ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుపుతున్నారు.

రైల్వేసిబ్బందిపై దౌర్జన్యాలు: ప్రతిపక్ష నాయకుల ఖండన

న్యూఢిల్లీ, మే 20 : రైల్వే సమ్మెను అణచివేయడానికి "భయం కలిగించే పద్ధతులు — రైల్వే సిబ్బందిని బలవంతంగా లొంగిపోయేట్టు చేసే విధానాలు" రైళ్లు సాఫీగా నడపడానికి సహాయకారి కాబోవని అరుగురు ప్రతిపక్ష నాయకులు, అందులో నలుగురు ఒక హెచ్చరిక ప్రకటన చేశారు.

శ్రీయుతులు ఎస్. ఎం. జోషి (సోష) పి. రామమూర్తి (సి.పి.ఎం) డి. లెంగడి (జ.సం) ఎస్.ఎం.బెనర్జీ (సి.పి.ఐ) మధులిమాయే, మధు దండ్వతే (సోష) ఒక సంయుక్త ప్రకటన చేస్తూ రైళ్లు జాతీయ జీవితానికి జవనాడులు వంటివని, అవి లేకపోతే దేశ ఆర్థిక వ్యవస్థను మనుగడ లేదన్నారు. అందువల్ల వీనికి సంబంధించిన పరిణామాల బాధ్యత యావత్తు ప్రభుత్వానికే చెందగలవన్నారు.

రైళ్ల నడకపై ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ, మే 20 : రైళ్లకు అనుభవం లేని శిక్షణ పొందని సిబ్బందిచే నడుపుతున్నారని రైల్వేసిబ్బంది జాతీయపోరాట సమన్వయ సంఘం చేసిన ఆరోపణను రైల్వేశాఖ ప్రతినిధి ఒకరు ఖండించారు.

ఈ ఆరోపణ నిరాధారమని ప్రజలకు ఆపోహ కలిగించడానికి ఇది ఉద్దేశించబడినదని అనుభవజ్ఞులు మరికొన్నతులయిన సిబ్బంది రైళ్లను నడుపుతున్నదని, సరుకులు ప్రయాణికులు రైలుమార్గాలు సురక్షితంగా వుండే చర్యలన్నీ తీసుకున్నట్లు కూడా వీరు వివరించారు.

వచ్చే కొన్ని రోజులలో జరగనున్న రైలు పట్టా తప్పడానికి సంబంధించిన బాధ్యతే అంటూ సమన్వయ సంఘం చేసిన ప్రకటన విశ్వసనీయతకు సవాళ్ళ సూచనగా వుందని, ఇలాంటి వానిని ప్రభుత్వం గట్టిగా అణచివేయగలదని కూడా ఈ ప్రతినిధి నొక్కి వక్కాణించారు.

అరుగురు చేసే పనికి ఒకరు

బరోడా, మే 20 : రైల్వే సమ్మె మొదటి మూడు రోజులలోను బరోడారోని పాయింట్స్‌మన్ చిమన్‌బసాద్ ఒక్కడూ పని చేస్తూ ఎనిమిది పాయింట్స్‌మన్ డ్యూటీలు చేసినట్టు తెలిసింది. ఇదంతా ఒక్కడే ఎలా చేయగలిగాడు అని ప్రశ్నించగా,

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. అమావాస్య: 1974 వ సం. మే 21 మంగళవారం
సంగ: బ. అమావాస్య: రా. 2.04, భరణి: ఉ. 8.43, వర్జ్యం: రా. 8.00 మొదలు 9.30 వరకు.
1974 వ సం. మే 22 బుధవారం
బుధ: శుద్ధ. పాడ్యమి: రా. 11.35, కృత్తిక: ఉ. 7.17, తోయి: తె. 5.31, వర్జ్యం: రా. 10.07 మొదలు 11.36 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. అమావాస్య: మంగళవారం

భారతదేశంలో అణ్వస్త్ర పరీక్ష

భారతదేశం అహింసా మార్గానికి కట్టుబడి వుందని దేశాన్ని పాలించువారు చెపుతూనే వుంటారు. అహింసా మార్గాన్ని అనుసరించినంత మాత్రాన ఆత్మ సంరక్షణ అనవసరం అనుకొనటం పరికాదనికూడా వారు గుర్తిస్తూనే వుంటారు. బంగ్లాదేశ్ విముక్తి సందర్భంలో కాని, కొన్ని ఉద్యమాలని అణచటానికి వాడిన పద్ధతులలో కాని అహింసా మార్గాన్ని అనుసరించటం జరుగలేదు. ఇటీవల జరిగిన అణ్వస్త్ర ప్రేలుడు ప్రయోగాన్ని దానంతటనీ దృష్టిలో ఉంచుకొని పరిశీలించవలసి వుంటుంది. సైన్యాన్ని, ఆయుధాలని ఎన్నిటినో సిద్ధంగా వుంచుకున్నట్లే అణ్వస్త్రాలని కూడా తయారు చేసుకుని వుంచుకొనవచ్చునని వాదించటానికి వీలు వుంటుంది. అయితే, అణ్వస్త్రాలు తక్కిన ఆయుధాలవంటివి కావు. అని ఊహకికూడా అందని విధ్వంసాన్ని సాధించగలవు. అంతేకాక, వాటిని పరీక్షించటం వలననే వాతావరణం రేడియో ధార్మికశక్తి కలవదార్థాలలో కలుషితం అయిపోయి భూగోళంమీద వుండే ప్రాణులన్నిటికీ భయంకరమయిన అపాయాలని తీసుకువచ్చే ప్రమాదం వుంది. బెర్ట్రాండ్ రస్సెల్‌వంటి వారు ఈ ప్రమాదం ఎంత తీవ్రమయినదో తెలుపటానికి ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం అణ్వస్త్ర పరీక్షల భయం ప్రపంచంలో అధికంగా కనిపించటంలేదు. భారత దేశం కూడా అణ్వస్త్రాల తయారీకి పూనుకొనవచ్చునన్న భయం అధికం అయినట్లయితే ఆందోళన తిరిగి కొంచెం ఎక్కువ కావచ్చు. ఆటమ్ బాంబులని తయారు చెయ్యగలిగిన కొన్ని దేశాలలో భారతదేశం ఒకటి అన్న సంగతి నిపుణులు కొన్ని దశాబ్దాల క్రితమే గుర్తించారు. భారత దేశంలో అణుశక్తికి సంబంధించిన ప్రయోగాలు, వినియోగాలు జరుగుతూనే వున్నాయి. పెట్రోలు కొరతని అణుశక్తితోనే తీర్చాలన్న వాదం రోజురోజుకీ బలపడుతోంది. అణుశక్తి ఉత్పత్తి వలన కలిగే ప్రమాదాల విషయమయి మాత్రం వాగ్వివాదం జరుగుతూనే వుంది. అణ్వస్త్ర పాటవశక్తి పరీక్షలు ఎందుకు చెయ్యాలని కొందరు అడగవచ్చు. ఇటువంటి ప్రశ్నలకి సమాధానం చెప్పటం కష్టం. భారతదేశ చరిత్రని చదివి కొంత నిస్పృహకి లోనయినవారికి కొంచెం కొత్త ధయిర్యాన్ని ప్రసాదించవచ్చు. ప్రపంచంలో బాగా వెనుకబడిన దేశాలలో ఒకటి అయిన భారతదేశంలో ఆధునిక నాగరికతకి కావలసిన వాటన్నిటి ఉత్పత్తికీ పునాదులు పున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు అణ్వస్త్రాల ఉత్పత్తికికూడా పునాది వెయ్యబడింది.

ఉపఖండంలో అశాంతికి పాక్‌లో మితవాదులయత్నం

మాస్కో, మే 20: భారత ఉపఖండంలో ఉద్రిక్తత కొనసాగడానికి ప్రయత్నించడంలో చైనాతో పాకిస్తాన్‌లోని మితవాద శక్తులు చేతులు కలుపుతున్నవని సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' విమర్శించింది.

పాకిస్తాన్‌లోని మితవాద శక్తులకు, పెకింగ్ సాయకత్వానికి ఊహించంలో శాంతి నెలకొనడం ఇష్టం లేదని ఈ పత్రిక వ్రాసింది.

భుట్టో ప్రభుత్వము భారతుతో కుదుర్చుకున్న సిమ్లా, ఢిల్లీ, ఒప్పందాలను రద్దు చేసుకుని, చైనాతో రక్షణ సంధి చేసుకొనాలని పాకిస్తాన్‌లోని 'తెహ్రీకే ఇస్తిక్లాల్' పార్టీ చేసిన సూచనను 'ప్రావ్దా' ఈ సందర్భములో ఉదహరించింది.

భుట్టో పెకింగ్ వెళ్లినప్పుడు భారత్, పాకిస్తాన్‌ల మధ్య మళ్లీ గండి కొట్టడానికి చైనా ఉపక్రమించి "పింగ్ సియూహా— పింగ్ ప్రదుర్భిన్నిని విషయాన్ని, దీనిపై భారత్‌లో వెల్లడయిన వ్యతిరేకతను ఈ పత్రిక ఉదహరించింది.

మధురా చమురు శుద్ధి కర్మాగారం: మాస్కోలో ఒప్పందంపై సంతకాలు

మాస్కో, మే 20 : మధురాలో పనిచేయనున్న చమురు శుద్ధి కర్మాగారానికి అవసరమయిన ప్రయంత్రసామగ్రి సరఫరాకు ఉద్దేశించిన ఒక ఒప్పందంపై భారత చమురు సంస్థ అధ్యక్షుడు శ్రీ సి. ఆర్. దాస్‌గుప్తా నిన్న ఇక్కడ సంతకాలు చేశారు.

డిప్యూటీ కమిషనర్ శ్రీ పి. జగన్మోహన్ పర్యవేక్షించారు.

శాస్త్రీయ రంగంలో స్వావలంబన పథం

న్యూఢిల్లీ, మే 20 : పూర్తిగా దేశీయ వనరులతో అణుశక్తి పరీక్షలో భారత సాధించిన విజయం శాస్త్రీయ, సాంకేతిక రంగంలో స్వావలంబన పథం పైపు భారత్ ప్రగతిని సూచిస్తున్నది. తలచుకుంటే భారత్ ఎంతటి విజయాలను సాధించగలిగేది శనివారం నాడు జరిపిన ప్రయోగం ఋజువు చేసింది.

మొదటి నుంచి స్వావలంబన దృష్టితోనే భారత్ అణుశక్తి విభాగాన్ని వెలకొల్పడం జరిగింది.

మానవ నాగరికతకు అణుశక్తి చాలా అవసరమని జవహర్‌లాల్ నెహ్రూ, హోమి భాభాలు అభిప్రాయపడ్డారు.

1961లో నెహ్రూ ఇలా అన్నారు :

"భవిష్యత్తులో అణుశక్తి కీలక పాత్ర వహించనున్నదని నేను భావిస్తున్నాను. నానియుద్ధ ప్రయోజనాలకు వినియోగించడం మనకు ఇష్టం లేదు. శాంతియుత ప్రయోజనాలకే వినియోగిస్తాము. రాబోవు సంవత్సరాలలో ప్రయోజనం పొందగలిగేందుకు వీలుగా ఇప్పటి నుంచి ఈ రంగంలో మనం పురోగమించాలి. లేనిచో గతంలోవలెనే మనం మొక్క బడిపోతాము."

ఆ విధంగా భారత్ అణుశక్తి కార్యక్రమం చేపట్టబడింది. ఈ సందర్భంలో భారత విదేశ సహాయం పొందినదేమే, స్వావలంబన సాధించాలన్న లక్ష్యంలోనే.

1968లో అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందం జరిగినపుడు, దానిపై సంతకం చేయడానికి భారత్ వ్యతిరేకించింది. అయితే శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగించాలన్నదే భారత్ లక్ష్యమని స్పష్టం చేసింది.

చంద్రజిత్ యాదవ్ అభినందనలు

న్యూఢిల్లీ, మే 20 : భూగర్భంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలను విజయవంతంగా నిర్వహించినందుకు భారత ప్రభుత్వాన్ని, శాస్త్రజ్ఞులను అఖిలభారత కాంగ్రెస్‌సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ అభినందించారు.

ఇది మన శాస్త్రజ్ఞులు సాధించిన అద్భుత విజయం. దీనితో మనదేశం మానవ శకంలో ప్రవేశించింది.

అణుశక్తి రంగంలో మన ప్రగతి శాంతియుత ప్రయోజనాలకు వినియోగింపబడుతుంది. ప్రపంచంలో సంతోషంలేదు అని ఆయన అన్నారు.

సమ్మె చేస్తున్న సిబ్బంది గెంటివేత విజం

మంగుళూరు, మే 20: రైల్వే కాలనీలో నివసిస్తూ సమ్మె చేస్తున్న రైల్వే సిబ్బందిని వారి గృహాలనుంచి గెంటివేయాలని ఇక్కడి సివిల్ అధికారులు కరిగిన మాట నిజమని రైల్వే యూనియన్ నాయకులు చెప్పారు.

వెండి ధర

మే 20

హైదరాబాదు మార్కెట్	
వెండి 1 కిలో	రు. 1200—00
" 10 గ్రాములు	రు. 12—25

అమెరికా విమానాల కొనుగోలుకు ఇరాన్ నిర్ణయం

వాషింగ్టన్, మే 20 : అమెరికా తన ఆధునిక యుద్ధ విమానాలను విక్రయించగలదని చేసిన ప్రతిపాదనను ఇరాన్ త్రోసిపుచ్చింది. వీటిధరలు చాలా అధికంగా ఉన్నదని ఇరాన్ భావించింది.

గ్రుమన్ కంపెనీ నుంచి 30 సూపర్ సానిక్ విమానాలను కొనుగోలు చేయటానికి ఇరాన్ నిర్ణయించింది

వృత్తి విద్యకు జాతీయ మండలి

న్యూఢిల్లీ, మే 20 : వృత్తి విద్యకు జాతీయ మండలిని, దీనితోపాటు రాష్ట్రాలలో మండలు, బోర్డుల ఏర్పాటును సాంకేతిక విద్యకు సంబంధించిన అఖిల భారత మండలి ఆటు మొప్పు, మొప్పు ఇక్కడ సమావేశమై సిఫార్సు చేసింది.

ఈ విధంగా ఏర్పడబోయే మండలి వృత్తి సాంకేతిక విద్యాకార్యక్రమాలు, విధానాలను సమీక్షించి, సమన్వయం చేస్తూ, రెంటి మధ్య పటిష్టమైన అనుసంధానమునకు కృషి చేస్తుంది.

విద్యావిధానం వృత్తికరణ కార్యక్రమంలో సాంకేతిక, వృత్తి, సాధారణ విద్యల మధ్య పరస్పర మార్పులకు అవకాశం ఉండవలసిన అవసరాన్ని అఖిలభారత మండలి ఉద్ఘాటించింది.

—:o:—

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పథకం వివరాలు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, మే 20: స్కాలర్‌షిప్‌ల మంజూరు పథకం క్రింద జాబితాలో చేర్చబడిన వెనుకబడిన తరగతుల విద్యార్థులకు వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రు. 3600 మించని పక్షంలోను, మిగతా ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులకు వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రు. 1500 మించని పక్షంలోను ఈ స్కాలర్‌షిప్‌లు ఇవ్వబడగలవు.

జంటనగరాలు, గుంటూరు, కర్నూలు విశాఖపట్నంలలో కళాశాల విద్యార్థులు గుర్తింపుపొందిన హాస్టళ్లలో వుంటూ చదువుతుంటే వారికి 9 నెలలపాటు నెలకు రు. 50 వంతున భోజనం, వసతి సౌకర్యాలు క్రింద మంజూరు చేయబడుతున్నవి. మిగతా చోట్ల గుర్తింపు పొందిన హాస్టళ్లలో వుంటున్నవారికి రు. 40 చొప్పున ఇస్తారు.

హైస్కూలు విద్యార్థులకు 10 నెలల పాటు రు. 20 చొప్పున ఇస్తారు.

జాబితాలో చేర్చబడిన వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఆయా తరగతులనుంచి పోస్టు— గ్రాడ్యుయేటు కోర్సులవరకు స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నారు.

—:o:—

టాటా నగర్ మద్రాసు ఎక్స్‌ప్రెస్

హైదరాబాదు, మే 20 : టాటానగర్—మద్రాసు ఎక్స్‌ప్రెస్ నిన్నటినుంచి రాకపోకలు తగ్గి ప్రారంభిస్తుందని దక్షిణ మధ్యరైల్వే వర్గాలు ప్రకటన పేర్కొంటున్నది.

కొల్హాపూర్—నాగపూర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రేపటి నుంచి రాక పోకలు ప్రారంభిస్తుంది.

వీరమాచనేనిపై ఆరోపణలు: శ్రీ కొమ్మారెడ్డి వివరణ

ఏలూరు, మే 20: శ్రీ వీరమాచనేని వెంకటనారాయణపై ఆరోపణలు చేస్తూ తాను పత్రికా ప్రకటనలు చేశానన్న సంగతిని పార్లమెంటు సభ్యుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ ఏ. ఐ. సి. సి. అధ్యక్షునికి యిచ్చిన తంతితో తిరస్కరించారు.

తనపై ప్రమాణపూర్వక రిమార్కులేమీ లేకుండా సంఘం నిర్ణయించి పత్రికలో వచ్చిన వార్తల గురించి అయిన ప్రస్తావిస్తూ తాను చేసినట్లు చెప్పబడుతున్న ఆరోపణల గురించి పత్రికల వారి ముందు తాను ఎలాంటి వ్యాఖ్యానాలూ చేయలేదని సూర్యనారాయణ అన్నారు. ఏ. ఐ. సి. సి. అధ్యక్షునికి ఈ పాటికే తాను లేఖ వ్రాసియున్నారు. కాబట్టి శ్రీ వెంకటనారాయణ పై ఆరోపణలను రుజువు చేయడానికి తాను సిద్ధమే నని ఆయన నొక్కి చెప్పారు.

శ్రీ సూర్యనారాయణ ఆంధ్రపత్రిక విలేకరితో మాట్లాడుతూ తనపై వచ్చిన అనేక అతిరథ ఆరోపణలు నిజం కావని రూపొందించడానికి కూడా తాను సిద్ధంగా వున్నా వన్నారు. స్వ.వి

మామిడి ఉత్పత్తుల ఎగుమతి అవకాశాలు: ఏలూరు సభలో ప్రముఖుల వివరణ

ఏలూరు, మే 20 : ఆంధ్రప్రదేశ్ మామిడికాయలు, మామిడి ఉత్పత్తుల ప్రదర్శన ఇక్కడ ఏర్పాటయింది. ఈ సందర్భంగా నిన్న సాయంకాలం జరిగిన సభలు జిల్లా జడ్జి శ్రీ అప్పన్నదొర అధ్యక్షులు వహించారు. శ్రీ బాసినీడు మాట్లాడుతూ మామిడి ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయడానికి అవకాశాలు పుష్కలంగా వున్నాయన్నారు. భూ గరిష్ఠ పరిమితి నుంచి తప్పించుకోడానికి కొన్ని మామిడి తోటలను నరికివేయడంవల్ల ఆయన విచారం వెలిబుచ్చారు.

పండ్ల వర్తకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకర కనకారావు మాట్లాడుతూ మామిడిపండ్లను ఉత్పత్తిచేసి ఎగుమతి చేయడానికి లయోలా కాలేజ్‌కు రావలసిన ప్రోత్సాహాన్ని సభవారి గుర్తుకు తెచ్చారు. రైల్వే సమ్మె జరుగుతున్నప్పటికీ ఇంతవరకు అయిదువేల్ల మామిడికాయలను ఎగుమతి చేశామని ఆయన వెల్లడించారు. మామిడికాయల పరిశ్రమవల్ల లక్షమందికి ఉపాధి దొరుకుతోందని, రైల్వేలకు రవాణాచార్జీలక్రింద 50 లక్షల రూపాయలు లభిస్తున్నాయని ఆయన అన్నారు.

వ్యవసాయశాఖ డిప్యూటీడైరెక్టర్ శ్రీ ఎం. ధర్మారెడ్డి తమ ప్రసంగంలో మామిడి తోటల సెంసస్‌కాదికి భారతదేశపు వాతావరణం, నేల అనువయినవని అన్నారు. దేశంలోతోటల సెంసస్ జరుగుతున్న విస్తీర్ణంలో 40 శాతంలో మామిడితోటలే వున్నాయని ఆయన చెప్పారు. ఎగుమతి అభివృద్ధికోసం సబ్సిడీలన్ని తీయడం మంచిదని ఆయన సూచించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ కుమారస్వామిరెడ్డి మాట్లాడుతూ 139 రకాల మామిడి రకాలు వుండగా 79 రకాల మామిడికాయలు ఉత్పత్తి అయ్యాయని, ఇవి ప్రదర్శనకు వచ్చాయన్నారు. రాష్ట్రంలో మామిడి రకాలు ఉత్పత్తిలో పశ్చిమ గోదావరిజిల్లా రెండవ స్థానంలో వున్నదన్నారు.

రసంయిచ్చే పండ్లరకాలను పారుసూర్ స్థానాలకు ఎగుమతి చేయడానికి పోలిసు సూపరింటెండెంట్ శ్రీ ఎం.వి. బాస్కరన్ సూచించారు. పండ్ల తోటల నిపుణుడు శ్రీ రామచంద్ర మూర్తి కూడా మాట్లాడారు. శ్రీమతి శీలా బాస్కరన్ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. ప్రదర్శన నిర్వహణ సంఘం అధ్యక్షులు శ్రీ చిత్రంజీ సీతారామయ్య స్వాగతం పలికారు. శ్రీ టి. ఆనందరావు వందన సమర్పణ చేశారు. స్వ. వి.

శ్రీ వామనరావుకు వీడ్కోలు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, మే 20 : శ్రీ పి. వామనరావు సమాచార, పౌర సంబంధ వైద్యశాఖ డైరెక్టరుగా పదవీవిరమణ చేసిన సందర్భంగా శాఖ సిబ్బంది సాంస్కృతిక సంస్థేమ సంఘంవారు యిటీవల విడ్కోలు చెప్పారు. ఈ సందర్భంగా శ్రీ వామనరావు మాట్లాడుతూ తాను పదవిలో ఉన్న అయిదేళ్లలోను తన విధులను సక్రమంగా నిర్వర్తించడంలో ఈ శాఖ సిబ్బంది యిచ్చిన సహకారానికి కృతజ్ఞత తెలిపారు.

డిప్యూటీ డైరెక్టర్లు శ్రీ ఎ. ఎస్. భారతి, అసిస్టెంట్ డైరెక్టర్లు సర్వశ్రీ సి.వి. నరసింహారెడ్డి, కొమ్మి రామారావు, కె. నాగభూషణరెడ్డి, లక్ష్మీ హౌస్, కుమార్ ప్రసాద్ కుమార్, పి. ఆర్. ఓ. శ్రీ వెంకటరమణ, శ్రీ వామనరావు సేవలను ప్రశంసించారు. ఈ శాఖలో డిప్యూటీ డైరెక్టరుగా ఉంటున్న శ్రీమతి రాజ్యలక్ష్మి సమాచార శాఖ డైరెక్టరుగాను, శ్రీ మహారాజకరణ్ సహ సంచాలకుడి డైరెక్టరుగాను ప్రభుత్వం నియమించడం హర్షదాయకమని వక్తలు పేర్కొన్నారు.

కొత్త డైరెక్టర్లు బాధ్యతలకి స్వాగతం చెప్పారు. ఇందులు వారు కృతజ్ఞత తెలుపుతూ శ్రీమతి రాజ్యలక్ష్మి. ప్రభుత్వము ఏ సభలనుగా పాల్గొంటిన వాటి విజయం సిబ్బంది సహకారంపైనే ఆధారపడి ఉందన్నారు. యాంత్రిక శాఖను అభివృద్ధి పైచదిగా రూపొందించడానికి కృషి చేయనున్నట్లు శ్రీ కె.వి. సోమసుందరం ఎండన సమర్పణ చేశారు.

శ్రీకాకుళంలో ఆరుబయలు థియేటర్: రు1 లక్ష మంజూరు

శ్రీకాకుళం, మే 20 : స్వర్గీయ చిత్తూరు నాగయ్య స్మృత్యర్థం శ్రీకాకుళం లలితకళా కళాపరిషత్‌వారు నాటకం పోటీని నిర్వహించారు. అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ ఎం. గోపాలతాత్యులు పోటీలను ప్రారంభించారు. జిల్లా కలెక్టరు శ్రీ టి. మునివెంకటప్ప సభకు అధ్యక్షత వహించారు. శ్రీ వి. ఎస్. పాత్రో సావనీర్‌ను ఆవిష్కరించారు.

ఆంజనేయటాకీస్ సమీపంలో ఆరుబయలు థియేటర్ నిర్మాణానికి లక్ష రూపాయలు కేటాయించబడినవని మునిసిపల్ కమిషనర్ శ్రీ గోవిందరాజు ప్రకటించారు. శ్రీయుతులు పంచన మూర్యనారాయణ, కె. వి. సోమయాజులు వి. ఎస్. జి. పాత్రో ప్రసంగించారు. రంగస్థల నటుడు శ్రీ సి. హెచ్. శ్యామలరావును సత్కరించారు. శ్రీ వి. టి. ప్రసాద్ నివేదిక సమర్పించారు.

శ్రీ ఎం. ఎస్. రావు స్వాగతం పలికారు. స్వ. వి.

—:o:—

ప్రభుత్వ వైఖరికి రాష్ట్రకాంగ్రెసు హర్షం

హైదరాబాదు, మే 20 : రైల్వే సమ్మె విషయంలో కేంద్రం తీసుకున్న వైఖరికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అడ్‌హాక్ సంఘం హర్షం వ్యక్తపరిచింది. స్వప్రయోజనపరులు నుండి వచ్చే యుత్తరాలకు ప్రభుత్వం లొంగరాదన్నారు.

శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ నెంగల్ రావు, కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య, కేంద్ర మంత్రి శ్రీ జి. వెంకటస్వామి కూడా పాల్గొన్నారు.

సిక్కింకు భారత్ నుండి రాజ్యాంగ సలహాదారు

న్యూఢిల్లీ, మే 20 : ప్రజా స్వామ్యం ఎలా సిక్కిం ప్రజల కోర్కెలను తీర్చగలదో రాజ్యాంగ వ్యవస్థ నాకు దానిని సూచించే నిమిత్తం ఒక రాజ్యాంగ విషయక సలహాదారును భారత్ త్వరలో సిక్కింకు పంపుతున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతోనూ, విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తోనూ, సిక్కింరాజు గత మాసం రోజుల్లో జరిపిన చర్చల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకోబడింది.

సిక్కిం, చోగ్యాల్ ప్రధానితో రెండు మీటింగులు, శ్రీ స్వరణ్‌సింగ్, శ్రీ కేదార్‌సింగ్, అనేక సమావేశాలు జరిపారు.

ప్రధానమంత్రి నెహ్రూ ప్రవేశపెట్టిన రాయలు కులతో రైల్వే సమ్మె విషయంపై మంత్రాలు జరుపుతుండగా చోగ్యాల్ అక్కడకు వచ్చారు. చోగ్యాల్‌తో చర్చల నిమిత్తం శ్రీమతి గాంధీ, ప్రతిపక్ష నాయకులతో సమావేశం అంటే కొద్ది నిముషాలు ముందుగానే బయటికి వచ్చారు.

కారు ప్రమాదంలో నలుగురు మృతి

మూరల్, మే 20: ఇక్కడికి సమీపంలో మూరలో ఒక కారు— ట్రక్కు ఢీ కొనడంలో కారులకి వున్న అయిదుగురు మరణించారు. వారిలో నలుగురు అక్కడికక్కడే మరణించారు. ఒకరు ఆసుపత్రిలో చనిపోయారు. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

చిత్ర విచిత్రం

"అమాయకురాలు"!

అందం కుందం ఎరుగని ఎర్రిమొఖం. చింత చిగురు పులుపో అని ప్రశ్నించే అమాయకురాలు. పీకటి నలుపు అని చెప్తేగాని తెలియని మనిషి. నిజాన్ని నిజంగా చెప్పే గుణవంతురాలు. వయసును తగిన తెలివి తేటలతో పెరగకుండా వచ్చుగాని మనసు మాత్రం జాలి, దయలతో నిండిన మంచి మనిషి. ఒక కంట కన్నీరూ, మరొక కంట కన్నీరు కురిపించే కవిత్వమూ, మరొక కంట కన్నీరు కురిపించే విచిత్ర మనస్తత్వం గొప్ప వనిత. ఈ గుణగణాలను సుందరి పాత్రతో నింపిన దర్శకుడు విశ్వనాథ్ ప్రతిభా సంపత్తిని "సీత కథ"లో చూస్తారుగా. మందరిగా రమాప్రభ కొత్తదనంపున్న పాత్రతో కొత్త పుంతల్ తొక్కింది అనే చెప్పాలి.

దినఫలం

21-5-1974 మంగళవారం

శక సం. 1896 వైశాఖ మాసం 31

★ మేషం : వృత్తిలో ఆదాయం బాగుంటుంది. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

★ వృషభం : ఉద్యోగంలో శ్రమకలుగుతుంది. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి.

★ మిథునం : రావలసిన డబ్బు అందగలదు. విద్యా సాంస్కృతిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

★ కర్కాటకం : స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

★ సింహం : వ్యాపారంలో అనుకూల వార్తలు వింటారు. ప్రయాణాలు వాయిదాపడతాయి.

★ కన్య : వేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. సహనముతో కూడిన వ్యవహారాల్లో నిష్ఠం పనుంది.

★ తుల : ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరగలదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ వృశ్చికం : వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. సోదరులతో మాట పట్టింపులు తగవు.

★ ధనుస్సు : వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ మకరం : మీ కార్యక్రమాలు ఆలస్యపడి ఉంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి.

★ కుంభం: రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన సమాచారం అందుతుంది.

★ మీనం : ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

— మహేష్.

బెరుబారి భారత్‌కు బంగ్లాకు కొన్ని లంకలు

న్యూఢిల్లీ, మే 20: వివాదగ్రస్తంగా ఉన్న బేరుబారి ప్రాంతం భారత్‌లోనే ఉండిపోతుంది. దీనికి బదులుగా భారత్‌లోని దహగ్రామ్, అంగర్‌పోతాలంకలు బంగ్లాదేశ్‌కు అప్పగించబడినవి.

భారత్, బంగ్లాదేశ్ ప్రధానుల మధ్య ఇటీవల ఢిల్లీలో జరిగిన చర్చలలో పై నిర్ణయం తీసుకున్నారు.

భారత్‌కు, పూర్వపు తూర్పు పాకిస్తాన్‌కు మధ్య సరిహద్దు వివాదాలు ఈ ఒప్పందంతో పూర్తిగా పరిష్కారమయినవని చెప్పారు. బంగ్లాదేశ్‌లో భారతీయులు అధికంగా నివసించే లంకలు భారత్‌కు, భారత్‌లో బంగ్లాదేశీయులు అధికంగా నివసించే లంకలు బంగ్లాదేశ్‌కు మార్పిడి చేయబడినవి. బంగ్లాదేశ్‌లో 125 భారతీయులంకలు, భారత్‌లో 75 బంగ్లాదేశ్ లంకలు ఉన్నవి.

ఈ ఒప్పందం మేరకు బంగ్లాదేశ్ సరిహద్దులోని లాచ్‌తోపేల్లాను త్రిపురలోను, మమదాబారిని బంగ్లాదేశ్‌లోను కలిపారు.

ఇదివరకు ముర్షిదాబాద్, ఇస్లాం సరిహద్దులో సరిహద్దులు వున్నవి. అందువల్ల ఇరువైపుల ప్రాంతాల ప్రజలు ఈ సరిహద్దులో నివసించి వాడుకొనే వ్యవస్థ కుదిరింది. మొత్తం మీద ఈ మార్పులో భారత్‌కు చెందిన కొన్ని ప్రాంతాలు బంగ్లాదేశ్‌కు వెళ్లినవి. అయినా భారత్ నష్టపరిహారాన్ని కోరలేదు. భారతదేశ సరిహద్దు ప్రాంతాలలో ఇరువైపుల ప్రజలు ఈ నిర్ణయం తీసుకోవడం ఆనందకరంగా సంతోషం చేయవలసి ఉన్నది.

సరిహద్దులు నిర్ణయించిన ఇరు ప్రాంతాల వనికూడా కొనసాగుతున్నవి. ఏటి నీళ్లలో వచ్చేసారి మే నెల నాటికి బయలు దేరాలని వున్న పీసు డిసెంబరు 31 నాటికి సంతరించాలని ప్రభుత్వాలని బయలుదేరేట్లు చేస్తున్నది.

—:o:—

బిటిష్ పత్రికలవ్యాఖ్య

లండన్, మే 20: రాయబార కార్యాలయాలలో వాడే సైనిక సాంకేతికపరమైన తప్ప అణ్వస్త్రాలు సంపాదించుకున్నని బ్రిటిష్ పత్రికా వ్యాఖ్యానాలు.

అణ్వస్త్ర దేశాలలో జాబితాలోనికి చేరిన భారత రాజకీయ నాయకులు, సాంకేతిక నిపుణులు చేసిన దని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

గుంటూరుజిల్లా గ్రామాల్లో కల్తీసారా త్రాగి 24మందిమృతి,పలువురిఅస్వస్థత: మేజిస్ట్రేట్ విచారణకుఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, మే 20: గుంటూరుజిల్లా పెదవడ్లపూడిలోనూ, ఆ పరిసర గ్రామాలలోనూ కల్తీ సారా త్రాగిన 24 మంది వ్యక్తులు నిన్న మరణించారు.

మరో యిద్దరి పరిస్థితి విషమంగా ఉన్నదనీ, వారిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారనీ అధికారులకు అందిన సమాచారం వల్ల తెలుస్తోంది.

రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలలో ఇలాంటి దుర్ఘటన సంభవించడం ఇది మూడవ సారి. ఈ దుర్ఘటన గూర్చి దర్యాప్తు జరుపవలసిందిగా పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ అబ్దుస్‌సలామ్‌ఖాన్ నేర పరిశోధన విభాగానికి నేటి రాత్రి ఉత్తర్వు చేశారు.

దుర్మరణంపాలైన వారిలో ఆరుగురు పెదవడ్లపూడికి,ఆరుగురు తాడేపల్లికి, యిద్దరు రావేంద్రపాడుకు, ఇద్దరు చిలువూరుకు చెందినవారు.

అవసరమయిన చర్యలు తీసుకునేందుకు జిల్లా కలెక్టరు పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ మంగళగిరిలో మకాం చేసి ఉన్నారు. జిల్లా అంతటా సారా అమ్మకాలను నిలిపివేయవలసిందిగా ఉత్తర్వు చేశారు.

మచ్చుకి కొంత సారా తీసుకుని రసాయనిక పరీక్షకు పంపారు.

అస్వస్థతకు లోనైన వారికి చికిత్స చేసే నిమిత్తము గుంటూరునుంచి మంగళగిరికి వైద్య బృందం హుటాహుటిన బయలు దేరి వెళ్లింది.

సారా త్రాగి అస్వస్థతపాలైన వారి కోసం అన్వేషణ జరుపవలసిందని తాలూకా పోలీసులకు జిల్లా అధికారులు ఆదేశాలు కూడా జారీచేశారు.

పెదవడ్లపూడిలోను, తెనాలి, గుంటూరు తాలూకాలకు చెందిన ఆ పరిసర గ్రామాలలోనూ చాలామంది వ్యక్తులు నిన్న రాత్రి సారా త్రాగారనీ, వారిలో పలువురికి తల తిరగటం, కడుపు నొప్పి ప్రారంభం కాగా సమీపంలోని ఆసుపత్రులకు వెళ్లారనీ, కాని వైద్య సహాయం అందేలోగానే కొందరు మరణించారనీ తెలియవచ్చింది.

అస్వస్థతకు లోనైన వారినందరినీ కనుగొని అవసరమయిన వైద్య సహాయం అందచేయడానికి జిల్లా అధికారులు గట్టిగా కృషి చేస్తున్నారు.

ఇంతకుముందు 1973 ఫిబ్రవరి 23వ తేదీన నల్లగొండజిల్లా సూర్యాపేటలో కల్తీ సారా త్రాగి దాదాపు 500 మంది అస్వస్థతకు లోనయినారు. ఆ దుర్ఘటనలో 66 మంది మరణించినట్లు దర్యాప్తు జరిపిన సీనియర్ ఐ. ఎ. ఎస్. అధికారి శ్రీ ఎ. కృష్ణస్వామి తెలిపారు.

నేటి దుర్మరణాలకు కారణమైన సారా అమ్మకానికి హైదరాబాద్ నుంచి తీసుకు రాబడినట్లు తెలిసింది.

"ఆంధ్రపత్రిక" గుంటూరు విలేఖరి తెలిసిన వివరాలు:

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 35 మంది చికిత్స పొందుతున్నారు. గుంటూరు, మంగళగిరి ఆసుపత్రులలో దాదాపు 150 మంది అవుట్ పేషంటులుగా చికిత్స పొందారు. మంగళగిరి ఎక్సైజు ఎస్. ఐ. ని సస్పెండు చేశారు. కంట్రాక్టరులు వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డిలను అరెస్టు చేశారని తెలుస్తున్నది.

గుంటూరు జిల్లాలో సారా అమ్మకం నిలుపుదల చేశారు. మరణించినవారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రు. 200 నగదు సహాయం గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య అందచేశారు.

మంగళగిరి, పెదవడ్లపూడి, తాడేపల్లిలలో డాక్టర్ల బృందాలు మూడు జట్లుగా వైద్య సదుపాయాలు సమకూరుస్తున్నారు. సంఘటనపై మెజిస్టీరియల్ దర్యాప్తుకు ఉత్తర్వు చేశారు.

రు. 250 కనీసజీతం: రాష్ట్ర నాల్గవతరగతి ఉద్యోగుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మే 20 : ఏకరీతిగా పెరుగుతున్న ధరల దృష్ట్యా ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కనీస వేతనం రు 250లు ఉండాలని నిర్ణయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం విజ్ఞప్తి చేసింది.

గత శని, ఆదివారాలలో ఈ సంఘ కార్యవర్గం ఇక్కడ సంఘాధ్యక్షుడు శ్రీ వి.భద్రయ్య అధ్యక్షతన సమావేశమై కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు లాభించే నగరభృత్యం, కరువు భత్యంలో సమానంగా తమకు కూడా చెల్లించాలని అభ్యర్థించింది.

బంట్రోతుల ఉద్యోగాలలో ఏర్పడే ఖాళీలను అధికారులగున్నంగా ఉంచుతున్నారనీ,నిరుద్యోగులైన యువకులకు ఉద్యోగ వసతికల్పించడానికి ఈ ఖాళీలను వెంటనే భర్తీ చేస్తూ ఉండాలనీ ఈ సంఘం కోరింది.

భారత్‌తో నిర్యుద్ధ సంధికి ఇక అవకాశం లేదు: భుట్టో వ్యాఖ్య

న్యూఢిల్లీ, మే 20 : భారత దేశం అణుశక్తి సాధనాన్ని పరీక్షించడంతో భారత—పాకిస్తాన్ దేశాలమధ్య నిర్యుద్ధసంధికిఅవకాశాలు అంతమయ్యాయని పాకిస్తాన్ ప్రధాన మంత్రి శ్రీ జుల్. ఎ. భుట్టో నిన్న రాత్రి అన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో అణ్వస్త్ర సంధి చేసుకోవడం లోంగిపోవడమే అవుతుందని అయన రావల్‌పిండిలో పత్రికా విలేఖరులతో అన్నట్లు పాకిస్తాన్ రేడియో తెల్పింది.

దీనివల్ల బేదరిపోరాదని పాకిస్తాన్ స్థిర నిర్ణయం చేసుకున్నదని కూడా అయన లాహోర్‌లో నిన్నసాయంత్రం పత్రికావిలేఖరుల గోష్ఠిలో అన్నారు.

అణ్వాయుధ నేదరింపులకు లోనుకాబోవేది లేదని తాను జాతికి వాగ్దానం చేసినట్లు కూడా శ్రీ భుట్టో అన్నారని పాకిస్తాన్ రేడియో తెల్పింది.

ఈ దశలో పాకిస్తాన్ "భారతదేశం అణుశక్తిని కలిగే ముప్పు"నుంచి రాజకీయపరమైన పాండడానికి చర్యలు తీసుకుంటున్నదనీ, లాంఛనప్రాయంగా జమ్మరాజ్యసమితి ప్రధాన కార్యదర్శితో ఈ విషయమై మంతనాలు జరుపగలదనీ తెల్పారు.

పాకిస్తాన్ వాదాన్ని వివరించేందుకు తమ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఆగాషాహిని చైనా, ఫ్రాన్స్, బ్రిటన్‌లకు పంపుతున్నట్లు కూడా ఆయన చెప్పారు. ఇకపోతే తాము మాస్కో వెళ్లినప్పుడు సోవియట్ నాయకులతో ఈ సమస్యపై చర్చలు జరుపగలమన్నారు.

వాషింగ్టన్‌లో జరుగనున్న సెంటోకూటమి సమావేశంలో ఈ సమస్యను ప్రస్తావించవలసిందనీ, అమెరికా ప్రభుత్వాధికారులతో లభ్యమయిన చర్చలు జరుపవలసిందనీ రక్షణ, విదేశ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ అజీజ అహ్మద్‌ను ఆదేశించామని కూడా శ్రీ భుట్టో చెప్పారు.

భారతదేశం అణుశక్తి అభివృద్ధికి ఏంతో తోడ్పడిన కెనడాకు కూడా శ్రీ అహ్మద్ ఆ తరువాత వెడతారని తెల్పారు.

—:o:—

భారత్ అణుశక్తిపరీక్ష : నవచైనా వార్తాసంస్థ ప్రకటన

హాంగ్‌కాంగ్, మే 20 :భారతదేశం పొందిన మొట్టమొదటిసారిగా జరిపిన అణుశక్తి పరీక్షను గూర్చి చైనా అధికార వార్తాసంస్థ నిన్న సంక్షిప్తంగా తెలిపింది.

నవచైనా వార్తాసంస్థ రెండు పేరాలలో ఈ వార్తను ప్రచురించిందేగాని భారత అణుశక్తి సంఘం మొన్న చేసిన ప్రకటనపై ఎలాంటి వ్యాఖ్య చేయలేదు.

—:o:—

900 మంది పనివారి అరెస్టు

హైదరాబాద్, మే 20 : ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే పనివారి సమ్మె సందర్భంగా తొమ్మిది వందలమంది పనివారిని అరెస్టుచేశారు. 160 మంది పనివారిని బర్తరఫ్ చేశారు.

ధాన్యంలెవీమినహాయింపుకు చిత్తూరుజిల్లా పరిషత్ విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, మే 18 : ప్రస్తుత పరిస్థితిలో ఐద ఎకరాలు, అతకుమించి సాగుచేసే రైతులనుండి లెవీధాన్యం వసూలు విషయంలో చిత్తూరు జిల్లాకు మినహాయింపు యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ చిత్తూరు జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం తీర్మానించింది.

అమ్మకానికి జిల్లాలో ధాన్యం మిగులుగా లేదని, పున్నధాన్యం జిల్లాలో వాడకానికే సరిపోతుందని తీర్మానంలో పేర్కొన్నారు.

వ్యవసాయార్థం పంపుసెట్లకు సరఫరా అవుతున్న విద్యుత్ విషయంలో కనీస చార్జీని రద్దుచేస్తూ ఉత్తర్వులు జారీచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు. విద్యుత్ సరఫరా రోజుకు నాలుగు గంటలు కూడా జరుగడం లేదని, రైతులు పెద్దగా నష్టపడుతున్నారని తీర్మానంలో తెలియజేశారు.

మొన్న జరిగిన ఆరో సమావేశానికి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ రామస్వామిరెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లా కలెక్టరు శ్రీ రాజాజీ జిల్లాలో బియ్యం, గోధుమ, సిమెంట్, కిరోసిన్‌ల పంపిణీపై సభ్యులు, శాసనసభ్యుల ప్రశ్నలకు సమాధానంగా—ఒక ప్రకటన చేస్తూ మే మాసానికి చిత్తూరు జిల్లాకు 500 టన్నుల బియ్యం ప్రభుత్వం మంజూరు చేసిందని, గ్రామీణ ప్రాంతాలలో అవసరమైనచోట్ల చౌకదుకాణాలు తెరవవలసిందిగా తహసిల్దారు లందరికీ ఉత్తర్వులు జారీ చేయబడుతున్నదని చెప్పారు. జిల్లాకు సరఫరా గోధుమల సరఫరా పరిస్థితి మెరుగవుతుందని ఆశిస్తున్నామన్నారు.

జిల్లాలో సిమెంటు పంపిణీపై ఫిర్యాదులను ప్రస్తావించి, ప్రస్తుత పంపిణీ పద్ధతిని పరిశీలించి లోటుపాట్లను సవరించేందుకుగాను పంపిణీ బాగా జరిగేటట్లు చూచేందుకుగాను అనధికారులతో వెంటనే తాలూకా సంఘాలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తున్నామని ఆయన చెప్పారు. జిల్లాలో సిమెంటు కొరత ఏమీ లేదన్నారు.

ఉత్తర రైల్వేలోకోమెకానికల్ సిబ్బందిసంఘం సమ్మెవిరమణ

న్యూఢిల్లీ, మే 20 : ఉత్తర రైల్వేలోని లోకో మెకానికల్ సిబ్బంది సంఘం ప్రస్తుతం సాగుతున్న సమ్మెమంచి ఉపసంహరించుకున్నారని రైల్వేశాఖ ప్రతినిధి నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

సంఘం నిర్ణయాన్ని లిఖితపూర్వకంగా రైల్వే ఉపమంత్రి శ్రీ మహమ్మద్ షఫీ కురేషీకి జోనల్ సంఘ కార్యదర్శి శ్రీ వి. ఎస్. గార్గ్, బికనీర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. కపూర్‌లు తెలియజేశారు.

సంఘ సభ్యులందరు వెన్వెంటనే విధి నిర్వహణకు హాజరు కావాలని కోరారు.

మే 21 న జరుగనున్న సంఘ సమావేశానికి హాజరు కావలసిందిగా శ్రీ కురేషీని కోరు.

అఖిలభారత లోకో రన్నింగ్ సిబ్బంది సాధక బాధక పరిశీలన సంఘంకు శ్రీ కురేషీ అధ్యక్షులు. మొగల్ షరాయ్‌యార్డు మామూలుగా పనిచేస్తున్న స్థితికి వచ్చిందని రైల్వేవారు పేర్కొన్నారు.

గత 24 గంటలలోను యీ యార్డుల 132 రైళ్లు కదిలాయి. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు యు. పి హర్యాన, పంజాబ్‌లలో మామూలు వాడకానికి 20 స్పెషల్ రైలు బండ్లు బొగ్గుతో కదిలాయి.

ఆరుగురు ప్రతిపక్ష నాయకుల హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 20 : రైల్వే సిబ్బంది సమ్మెను అణచివేయడానికి భయపెట్టే పద్ధతులు అనుసరించి రైల్వే పనివారిలో పని చేయించడం వల్ల రైళ్ల రాకపోకలు సాఫీగా సాగడానికి తోడ్పడదని ఆరుగురు ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ పరిణామం ఫలితానికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు.

శ్రీయుతులు ఎస్. ఎం. జోషి (సో.) పి. రామమూర్తి (కం. మా) డి. తెంగడి (జ.సం.) ఎస్. ఎం. బెనర్జీ (కం.) మధు లిమాయే, మధుదండావతే (సో.) ఈ సంయుక్త ప్రకటనపై సంతకాలు చేశారు.

మంత్రోచ్చారణతో అగ్ని ఆవిర్భావం

పూనా, మే 20 : మంత్రోచ్చారణ ద్వారా అగ్ని ఆవిర్భవించింది. నవవండి ఉపాసకులు మంత్రోచ్చారణ ద్వారా సాధించారు. శాస్త్రవేత్తలు, పారా సైకాలజిస్టులు హాజరయారు.

మూడవ వర్యయం మంత్రోచ్చారణ గావించగానే నిప్పు బయలు దేరిందని డా. పి. వి. వార్తక్ చెప్పారు. ప్రదర్శన విజయవంతమైందన్నారు. మంత్ర విద్యా ప్రదర్శనకులు శ్రీ కాశీనాథ పండిట్ ఎలాంటి అనుమానాలు లేకుండా అన్ని రకాల పరీక్షలకు ఆయన అంగీకరించారు.

నందిగామ, జగ్గయ్యపేట తాలూకాలలో శ్రీ దశరథరామరెడ్డి పర్యటన

నందిగామ, మే 20 : కృష్ణాజిల్లా నందిగామ, జగ్గయ్యపేట తాలూకా గ్రామాలలో కిస్తా ఆంధ్ర ప్రజాళిక అభివృద్ధి సంఘం అధ్యక్షులు శ్రీ రేపాల దశరథరామరెడ్డి ఇటీవల పర్యటించారు.

అడవిరావులపాడు, లింగాలపాడు, తక్కెళ్లపాడు గ్రామాలకు వెళ్లారు. ప్రజలు మంచి నీటి సౌకర్యం కావాలనీ రహదారి ఏర్పాటు కావాలని కోరారు. తాసిల్ సభ్యుడు శ్రీ వసంత నాగేశ్వరరావు స్వాగతం పలికారు.

శ్రీ చింతా వెంకటేశ్వరరావు గ్రామాలలో జరిగిన సభలకు అధ్యక్షత వహించారు. వెనుకబడిన తాలూకాల జాబితాలో చేర్చడానికిగల అవకాశాల పరిశీలిస్తామని శ్రీ రెడ్డి వాగ్దానం చేశారు.

కోనాయి పాలెంలో సభకు పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ తాలూకాకు న్యాయం సమకూరుస్తామని శ్రీ రెడ్డి అన్నారు.

జగ్గయ్యపేటలో శ్రీ వసంత నాగేశ్వరరావు ఎం. ఎల్. ఎ. అధ్యక్షతన సభ జరిగింది. శ్రీయుతులు వాసిరెడ్డి మంజుశ్రీ, రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి, బండి తిరుపతయ్య గోనుగుంట్ల నాగేశ్వరరావు ప్రసంగించారు.

కంచికచర్ల పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశంవారు శ్రీ చింతా వెంకటేశ్వరరావు అధ్యక్షతన శ్రీ దశరథరామరెడ్డికి సన్మానం చేశారు.

దక్షిణ మధ్య రైల్వేలో 178 ప్రయాణీకుల రైలుబండ్ల నడక

హైదరాబాద్, మే 20 : దక్షిణ మధ్య రైల్వేలో నిన్న పరిస్థితి మామూలుగా ఉందని తెలుస్తున్నది.

మొత్తం బ్రాడ్‌గేజి, మీటర్‌గేజి మార్గాలపై 404 గూడ్సు రైలుబండ్లు రాకపోకలు సాగించాయి. గూడ్సుయార్డులో 1603 వ్యాగనులకు సమానమైన 23 రైలుబండ్లు బదలాయింపు, వాల్తేరులో 13 రైలుబండ్ల బదలాయింపు జరిగింది.

454 వ్యాగనులలోబొగ్గు 264 వ్యాగనులలో సిమెంటు నింపారు. 178ప్రయాణీకుల రైలుబండ్లు రాకపోకలు సాగించాయి.

పశ్చిమరైల్వేలో 24 జతల ప్రయాణీకుల రైలుబండ్లు నిన్న అదనంగా ప్రవేశపెట్టారని రైల్వే శాఖ ప్రతినిధి చెప్పారు.

మహారాష్ట్ర ఎక్స్‌ప్రెసును నిన్న పునరుద్ధరించారు.

దక్షిణ రైల్వేలో బోనస్ ఎక్స్‌ప్రెసు, మలబార్ ఎక్స్‌ప్రెసులను పునరుద్ధరించారు. బలెండు ఎక్స్‌ప్రెసును కొచ్చిన్ బేంగుళూరు మధ్య నేడు పునరుద్ధరిస్తారు.

రచయితగా మారిన ఖైదీ

సిడ్నీ, మే 16 : సాయుధ దోపిడి జరిపి నంబరు నదిహేడు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవిస్తున్న ఒక ఖైదీ విడుదలైనప్పుడు కళలకు సంబంధించిన అస్ట్రేలియా మండలి అతనికి 7000 డాలర్ల గ్రాంటును ఇచ్చింది.

ఈ ఖైదీ పేరు జ్యాక్ మెక్‌నైల్. అతడు నయస్సు 39 సంవత్సరాలు. బాల్ హోర్న్ జైలులో తన ఉంచబడిన గదిలో కూర్చుని అతడు నాటకాలు వ్రాస్తూంటాడు. సాయుధ దోపిడీ జరిపినందుకు, ఒక పోలీసు వానిని గాయపరచినందుకు అతడు 1967లో జైలుకు పంప బడ్డాడు.

ఈ ఏడాది ఆరంభంలో అతడు పెరోల్‌కు అర్హుడవుతాడు. ఒక ఏడాది ఫెలోషిప్ క్రింద తనకు లభిస్తున్న ఈ గ్రాంటును అతడు అప్పుడు వాడుకోవచ్చును.

కాని మరి కొన్ని ఆరోపణలపై అతడు మెల్‌బోర్న్‌కు బహిష్కరింపబడే సాధ్యాలు ఉన్నవి. ఇటీవ ప్రాసిన "జాక్రెట్‌ఫ్రాగ్" 'ది వోల్డ్ ఫెమిలియర్‌జ్యాస్' అనే రెండు నాటకాలు ఆస్ట్రేలియా అంతటా ప్రదర్శింపబడుతున్నాయి.

ఢిల్లీ ఆంధ్ర సంఘం అధ్యక్షుడుగా వుండిన శ్రీ పి. ప్రభాకరరావు సమితి ఉద్యోగానికి వెళ్లే సందర్భంలో సంఘం తరపున వీడ్కోలు ఇవ్వటానికి సభ జరిగింది. ఆ సభలో ప్రసంగిస్తున్న శ్రీ గోపాడ సత్యారావు, శ్రీ ప్రభాకరరావు, సంఘం ఉపాధ్యక్షులు శ్రీ టి. కోదండరామయ్యలను చిత్రంలో చూడవచ్చు.

బీహార్ శాసనసభా కాంగ్రెసు అసమ్మతి వర్గం నిర్ణయం

పాట్నా, మే 20 : ఢిల్లీ సంహాపై పార్టీ ప్రదాన కార్యదర్శి శాసనసభాపార్టీ సమావేశాన్ని వాయిదా చేస్తూ జారీ చేసిన ప్రకటనను ధిక్కరించి, ఆదిలో నిర్ణయించబడిన ప్రకారము నేడు పార్టీ సమావేశాన్ని జరపాలని నేటి రాత్రి ఇక్కడ సమావేశమైన సుమారు 100 మంది బీహారు కాంగ్రెసు శాసనసభ్యులు ఏకగ్రీవముగా నిర్ణయించుకున్నారు.

శాసనసభా కాంగ్రెస్ పార్టీలో మొత్తం 230 మంది సభ్యులు ఉన్నారు.

సమావేశానంతరము మాజీమంత్రి శ్రీ శంభుసరన్ టాకూర్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, లిక్విజిషన్ సమావేశాన్ని వాయిదా వేసే హక్కు పార్టీ నియమావళి ప్రకారము నాయకుడు శ్రీ అబ్దుల్ గఫూరుకు లేదని సమావేశంలో సమిష్టి అభిప్రాయం వ్యక్తమయినదన్నారు. అందువల్ల ధిక్కారం సమస్యయే లేదనీ, లిక్విజిషన్ సమావేశం ఏర్పాటుకు అవసరమైన 40 మంది కాంగ్రెసు శాసనసభ్యులు మే 20వ తేదీన జరగనున్న లిక్విజిషన్ సమావేశానికి నోటీసు యివ్వాలనీ కూడా అయన అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు డా. శంకర్‌దయాల్ శర్మ ఆదేశాన్ని పురస్కరించుకొని నేటి సమావేశం వాయిదా వేయబడిందని తెలుసనా, ఆయన ఇలా అన్నారు : సమావేశాన్ని వాయిదా వేస్తూ పార్టీ ప్రధాన కార్యదర్శి పక్షం నుంచి వచ్చిన నోటీసునే పరిగణలోకి తీసుకుంటున్నాం. కాంగ్రెసు అధ్యక్షుని పక్షం నుంచి మాకు తొట్టి ఆదేశం రాలేదు".

ఈ సమావేశం సంత్రి సమితిని తప్పించబడిన శ్రీ శంకర్‌దయాల్‌సింగ్ ఇంట్లో జరిగింది. సమావేశానికి హాజరైన వారిలో శ్రీయుతులు రాధానందర్ జా హెమంత్‌కుమార్ జా, విద్యాకర్ కవి, జైనారాయన్ మెహతా, లలితేశ్వర్ ప్రసాద్ సాహి, బలేశ్వర్‌రామ్, కరమ్‌చంద్ భగత్, శ్రీమతి ప్రభావతిగుప్తా, శ్రీమతి మనోరమా పాండే ఉన్నారు. వీరందరూ పదవీచ్యుతి పొందిన మంత్రులే.

సమావేశానికి హాజరైన అసమ్మతి వర్గం నాయకులలో శ్రీయుతులు రామ్ లఖన్‌సింగ్ యాదవ్, జైనారాయన్, నాగేంద్ర జా, తాసేశ్వర్ ఆజాద్, శ్రీమతి కృష్ణా సాహి ఉన్నారు.

నేటి సమావేశం అసమ్మతివర్గం నాయకుడు శ్రీ నాగేంద్ర జా ఇంట్లో సాయంత్రం 6 గంటలకు జరుగుతుంది.

ముఖ్యమంత్రిని తొలగించాలని కోరేందుకే నేటి సమావేశం జరుగుతున్నా, 'బీహార్‌లో నెలకొని ఉన్న రాజకీయ పరిస్థితిని ఇతర విషయాలను సమావేశం చర్చిస్తుంది"ని అజెండాలో తెల్పారు.

నిన్న సమావేశంలో తాము "గఫూర్ హటావో" అనే ఏకసూత్ర కార్యక్రమం గూర్చి మాత్రమే చర్చించామనీ, గఫూర్ నిష్క్రమణానంతరం ఏమిటన్న ప్రశ్నను గూర్చి చర్చించలేదని సమావేశానికి హాజరైన ఒక కాంగ్రెసు శాసన సభ్యుడు చెప్పారు.

ఇది ఇలా ఉండగా తిరిగి తెలియజేసేవరకు తాము సభాపార్టీని సమావేశపరచబడ్డాని ఆదేశిస్తూ ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీయుత ఎం. చంద్రశేఖర్ శాసన సభాకాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ శ్రీకాంత్ జాకు, టీహార్ సి.సి.సి. కార్యదర్శి శ్రీ రామానంద్ యాదవ్‌కు టెలిగ్రామ్‌లు పంపారు.

న్యూఢిల్లీ, మే 20: బొంబాయి—గోవా—మెంగళూరు బోయింగ్ విమాన సర్వీసులు వాతావరణం కారణాన రద్దయినవని ఇండియన్ ఏర్‌లైన్స్ వారు ప్రకటించారు.

రైల్వే సమ్మె పూర్తిశక్తితో కొనసాగింపు : సిబ్బంది కార్యాచరణ సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, మే 20 : రైల్వే సమ్మెను సంపూర్ణమైన శక్తియుక్తులతో కొనసాగించాలని సిబ్బంది జాతీయ సమన్వయ సంఘం తాలూకు కార్యాచరణ సంఘం నిన్న రాత్రి నిర్ణయించింది.

పనిచేయ నిరాకరించిన వారిని పరిశీలించి, పరిస్థితులు మారినట్లయితే అందరినీ తిరిగి పనిలోకి తీసుకోవాలని సిబ్బంది జాతీయ సమన్వయ సంఘం నిర్ణయించినట్లు కార్యాచరణ సంఘం ప్రతినిధి తెలిపారు.

ప్రస్తుత ప్రతిష్టంభనకు పరిష్కారాన్ని కనుగొనడానికి నిన్న ప్రధానమంత్రిని కలుసుకొన్న పార్లమెంటులోని ప్రతిపక్షాల నాయకుల కృషి పట్ల సమన్వయ సంఘం హర్షం ప్రకటించారు.

జ్యోతిర్మయిబాసు సూచన

బొంబాయి, మే 20 : రైల్వే పనివారి సమ్మెకు త్వరగా పరిష్కారం కుదరకపోతే విస్తృత రంగం ప్రారంభిస్తే గనించిన అంశాన్ని ప్రతిపక్షాల లీడర్ యునానియన్‌లు పరిశీలించవలసి ఉంటుందని శ్రీ జ్యోతిర్మయి బాసు (కం. మా.) ఎం. పి. నిన్న చెప్పారు.

విస్తృత ప్రతిపదికను వివరించడానికి ఆయన నిరాకరించారు. తంతి తపాలా శాఖ, జాతీయం చేసిన బ్యాంకుల సిబ్బంది అందు చేరవచ్చునన్నారు.

సమ్మె విషయంలో ఉండటమో, పూడటమో తేల్చుకోవలసిందిగా రైల్వే పనివారికి ఆయన సలహా యిచ్చారు. రైల్వే పనివారి సమ్మెకు పట్టుతుగా కార్మికులు ముందుకు రాకపోతే కార్మిక వర్గ ఉద్యమము దెబ్బతింటుందన్నారు.

రైల్వేవారి జాతీయ సమన్వయ సంఘం సభ్యులందరితోను సంప్రతింపులు జరుపవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్ష నాయకుల ఆశాభావం

న్యూఢిల్లీ, మే 20 : రైల్వే సమ్మె పారంభమయి 12వ రోజు. సమ్మె విరమించే సూచనలు ఏవీ ఇంతవరకు లేవు. అన్ని జోనులలోను రోజు రోజుకు సిబ్బంది ఎక్కువగా హాజరవుతున్నారని, ఎక్కువ ప్రయాణీకుల రైళ్లు, సరుకుల రైళ్లు నడుపుతున్నామని రైల్వేవారు పేర్కొంటున్నారు. రైల్వే పనివారి జాతీయ సమన్వయ సంఘం దీనిని సవాలో చేస్తున్నది.

గత 24 గంటలలోను మరి 25 వేల మంది సిబ్బంది పనికి హాజరయారని రైల్వే శాఖ ప్రతినిధి పేర్కొన్నారు.

ప్రధానిని కలుసుకున్న ప్రతిపక్ష నాయకులు, రైల్వే పనివారి సమన్వయ సంఘం సభ్యులను కలుసుకుని చర్చలు తీరును వివరించారు. గౌరవ పరిష్కార సాధనకు పార్లమెంటు బయట ప్రతిపక్షాలు, సెంట్రల్ ట్రేడ్ యూనియనులు కృషి సాగించాలన్న ఆకాంక్షను వ్యక్తపరిచారు.

నిర్ణయాలు జాతీయ సమన్వయ సంఘం తీసుకోవాలని శ్రీ ఫెర్నాండెజ్ శ్రీ జయప్రకాశ్‌నారాయన్‌కు లేఖ ద్వారా తెలియచేశారు. తాము అందరు కలుసుకో దానికి ప్రభుత్వము నీలు కల్పించకపోతే ప్రస్తుత ప్రతిష్టంభన కొనసాగుతుందన్నారు.

పరిస్థితిని సమీక్షించడానికి అవసరమైన కార్యాచరణ సంఘం సభ్యులు అలాంటి గురు సమావేశమవుతున్నారు. అయితే ఈ సమావేశం వల్ల ఏదో నిర్దిష్టమైన సూచన వస్తుందన్న సూచనలేదు.

విజయనగరంలో హోటలు యజమాని హత్య

విజయనగరం, మే 20 : స్థానిక హోటల్ యజమాని ఎం. గోపాలన్‌ను ఎవరో హత్య చేశారు. అతని శవం హోటల్ సెంట్రల్ హోటలో నెత్తురులో పడి ఉందని పోలీసులు పేర్కొన్నారు. కత్తి పోట్లు ఉన్నాయి. రు. 1300 నగదు గల్లంతు అయిందని తెలుస్తున్నది. సస్పెండ్ అయి కుట్రలో జాడ లేదు. పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. నాగభూషణం దర్యాప్తు చేస్తున్నారు. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ బి. సోహన్ సింగ్ దర్యాప్తు చేస్తున్నారు. (స్వ.వి.)

ఇజ్రేల్ కాల్పులలో అయిదుగురి మృతి

బీరూట్, మే 20 : పాలస్తీనా వారి రేడియో శరణార్థుల శిబిరంపై ఇజ్రాయేల్ దాడాదళం, విమానదళం అందులో కాల్పులు జరిపింది. ఆరుగురు మరణించారని, 12 మంది గాయపడినారని పాలస్తీనా వార్తాసంస్థ పేర్కొన్నది. పాలస్తీనా సైన్యాలు లెబనీస్ సాయుధ బలగాలు ప్రతి కాల్పులు జరిపాయి. ఒక విమానం మంటలపాలయిందని తెలుస్తున్నది.

ఆంధ్రసచిత్ర వారపత్రిక చదవండి !

హోమియోపతి

హెూమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు :—
Indian Homoeopathy Institute, Kumbakonam-612001.

జ్యోతిష్యము

జాతకము లేక 108 లో ఒక అంకె వ్రాసి పంపండి. 3 ప్రశ్నలు రు. 2 మాత్రము. వి.పి. ఖర్చులు వేరు. నిరక్షరాలానుభవము కలదు. మాస్టర్ డి.వి.రెడ్డీశ్వరరావు.ఎస్ట్రా—పామిస్ట్, సుబ్బారావుపేట,తాడేపల్లిగూడెం. ప.గో.జిల్లా.

ఫీడింగ్ చార్జీ, పాడగట్లపల్లి కొత్తపేట తాలూకా, తూ. గో. జిల్లా

టెండరు నోటీసు

Rc. No. 18/74-1 dt. 14-5-1974

ఈ దిగువ నుదహరించిన పనులకు రిజిష్టర్డు కాంట్రాక్టరులంటే కాంట్రాక్టర్ల వద్దనుండి సీల్డు టెండర్లు 3.6.1974 తేదీ గం. 3 వరకు పెంచడమైనది. ఇతర వివరములు పై ఎడ్రసువారి వద్దనుండి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	షెడ్యూలు ఇ.ఎం.డి. రు.	పై.	రు.	పై
1.	స్టోరురూము	5.00		150.00	
2.	సెప్టిక్ ట్యాంకు లేట్రీ, స్నానముల గది	5.00		105.00	
3.	భోజనము శాల	10.00		250.00	
4.	ప్రత్యేబిల్డింగు సకు స్పెషల్ రేట్స్	10.00		250.00	

బి. వి. సుబ్బరాజు, ఎగ్జిక్యూటివ్‌ఆఫీసర్

తేది 14—5—1974

దక్షిణ మధ్య రైల్వే — టెండరు నోటీసు

ఈ క్రింద తెలియపరచిన మెడల్ గ్రూపులలో, ఆయా గ్రూపుల కెదురుగా తెలియపరచిన కాలములో ఫ్యూయెల్ హాండ్లింగ్, ఆస్ హాండ్లింగ్, సిండర్ పికింగ్ సంయుక్త పనులకు ఈ దిగువ సంతకపుదారునిచే 20 జూన్ 1974 సా. 3 గంటల వరకు సీల్డు చేసిన టెండర్లు కోరబడుచున్నవి.

గ్రూపు	ధరావతు	కాంట్రాక్ట్ సుమారు విలువ	కాంట్రాక్ట్ కాలపరిమితి
(ఎ) విజయవాడ ఫ్యూయెల్, ఆస్ హాండ్లింగ్	రు. 20000	రు. 17000	1.8.74 నుండి 31.7.77 వరకు
(బి) నుచి

తుని ప్రాంతంలోని చక్కెర వ్యాధి గ్రస్తులకు మహదవకాశం

అన్నం, బంగాళదుంపలు — మేము తయారుచేసి విక్రయం చేయు.

హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ యస్. ఎం. కాద్రి తుని, విశ్వనాథ్ లాడ్జి (సినిమా థియేటర్)లో నేటి ఉదయం 9 గంటలనుండి 23 గురువారం సా. 6 గం. వరకు క్యాంపు చేస్తున్నారు. చక్కెరవ్యాధి (డయాబిటిస్) బాధితులు కొద్దిరోజుల మోతాదులోనే గుణం కనిపించగల వారి వంశపారంపర్య వస్తున్న మధుత్తర విధానములో నూతన శక్తి జీవితమును పొందండి. ఇటువంటి సువర్ణావకాశము మరల లభించదు.

24—5—74 నుండి శ్రీ ఎస్. ఎం. కాద్రి టూరు ప్రోగ్రాము

1. యలమంచిలి 24 నుండి 26 వరకు హోటల్ మనోరమ (సెయిల్‌రోడ్.)
2. అనకాపల్లి 27 నుండి 29 వరకు శ్రీనివాసలాడ్జి (జి. టి. రోడ్.)
3. విశాఖపట్టణం 30 నుండి హోటల్‌వూటి (దాబా గార్డెన్స్.)

ఆదివారముతోనూ సంప్రదించు వేళలు ఉ: 9 నుండి 1 గంట, సా: 4నుండి 7వరకు.

హెడ్డాఫీసు: యాకుత్‌పుర, హైదరాబాద్—500023. ఎం.ఎస్.పాషా, మేనేజరు

HARYANA STATE LOTTERIES

55 వ డ్రా 16—5—1974 న తేదీన జరిగిన మిని డ్రా ఫలితములు

1వ బహుమతి : (1) రాజదూత్‌స్కూటర్ లేక రు. 4000లు రొకం (P,Q R S&T సీరీస్‌లకు కలిపి) P 106195.

2వ బహుమతి : (5) ఒక్కొక్కటి రు. 1,000లు
P 178150 Q 208052 R 142136 S 239225 T 192350

3వ బహుమతి : (5) ఒక్కొక్కటి రు. 500లు.
P 133542 Q 149396 R 148347 S 250188 T 246168

4వ బహుమతి : (10) ఒక్కొక్కటి రు. 100 లు. (P నుండి T వరకు అన్నిసీరీస్‌కు వర్తించును.) 219415 242557

5వ బహుమతి:(25) ఒక్కొక్కటి రు. 50 లు (P నుండి T వరకులన్నిసీరీస్‌కు వర్తించును)
146307 162182 229192 252190 148585

అప్పుడ్యాంపు ఆఫీసులు/ప్రెషరీలలో అమ్మకం 18—5—74 నేదీలో ముగించబడినది. ఫైనల్ డ్రా 30—5—74 న పంచాయతి భవన్, చండిగర్ నందు తీయబడును. 81241 మందికి యిప్పటికే రు. 2.81 కోట్ల రూపాయలు పంచిపెట్టబడినవి. బహుమతి పొందుటకు మీరు అత్యుతవడేటట్లయితే హర్యానా స్టేట్ లాటరీలో ప్రయత్నించండి. 4,00,000 లను బహుమతులలో పొందండి.

H.K.Jain,IAS Director, Haryana State Lotteries, Chandigarh

అమ్మీ బాయి నేషనల్ కాలేజి ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, గ్వాలియర్.

(యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ & సోషియల్ వెల్‌ఫేర్ వారిచే స్థాపితం)

1974—75 సం. నకై 1974 జూలై 15 వ తేదీనుండి ప్రారంభింపబడు క్రింద వివరించబడిన కోర్సులలో ప్రవేశము పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1) బ్యాచులర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (B.P.E.)
ఇది మూడు యేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు. ఇందు జనరల్ ఎడ్యుకేషన్, ప్రొఫెషనల్ టెయినింగు, మరియు టీచింగ్‌నందు స్పెషలైజేషన్ మరియు స్పోర్టునందు కోచింగు విధానము కలిపి బోధింపబడును. ఈ కోర్సునందు ప్రవేశము పొందుటకు అర్హులు: హయ్యర్ సెకండరీ/ప్రీ యూనివర్సిటీ/సీనియర్ కేంబ్రిడ్జి లేక ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికేటు కోర్సు నందు ఉత్తీర్ణులై యుండవలెను. (బి. పి. ఇ. గ్రాడ్యుయేట్లు, జీనియస్ మరియు కొన్ని యితర యూనివర్సిటీల యందు యితర పట్టుకుల్లతో మాస్టర్సు డిగ్రీ కోర్సు చదువుకొనవచ్చును.

2) మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (M.P.E.)
ఫిజికల్ ఎడ్యుకేషన్‌నందలి మూడు భాగములున్నిటిలో కనిసము సెకండ్‌క్లాస్‌డిగ్రీ లేక సమ్మిళిగ్రాడ్యుయేటు డిప్లొమా పొందియున్న అభ్యర్థులకు రెండుయేండ్ల కోర్సు.

3) మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ (రిక్రియేషన్)
గుర్తింపబడిన యూనివర్సిటీనుండి డిగ్రీ పొందిన అభ్యర్థులకు 2 ఏండ్ల కోర్సు.

4) మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (M.P.E.)
వేసవి కాలమునందు మాత్రం జరుపబడు కోర్సులు
ఇది మూడుయేండ్ల కోర్సు. ఇందు సర్వీసులో వుండే టీచర్లు కనీసం మూడు యేండ్ల అనుభవము వున్నచో చేరవచ్చు. సెకండ్‌క్లాస్ బ్యాచులర్సు/సమ్మిళిగ్రాడ్యుయేటులు తీసుకొనా గలవారు, ఇంటర్—వర్సిటీ స్థాయి స్పోర్టులందు పాల్గొన్నవారు చేరవచ్చు. వయస్సు సామాన్యంగా 40 లోపు వుండవలెను. ఈ కోర్సుకు దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు గడువు: తేదీ 15 అక్టోబరు 74.

అర్హులైన విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వపు స్కాలర్‌షిప్పులు మరియు కాలేజి మెరిట్ ట్యూషన్ ఫ్రీ షిప్పులు లభిస్తాయి. భోజన, నివాస వసతులు సామాన్యపు రేట్లు. ఈ కాలేజిలో చక్కని వసతులు గలవు. అనుభవపరులైన అధ్యాపకులు. ఇందు కో—ఎడ్యుకేషన్ గలదు. పూర్తిగా రెసిడెన్షియల్ కాలేజి.

కాలేజిలో ప్రవేశానికి దరఖాస్తులు అందుకొను ఆఖరుతేది 30 జూన్ 1974. మిగిలి ఇతర మాస్టర్స్‌కోర్సులకు ప్రాస్పెక్టస్ & దరఖాస్తు ఫారములకు రెండు రూపాయలు ఎం.ఒ. పి.ఒ. పంపి పొందవచ్చును.

ప్రిన్సిపాల్

చోడవరం ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం

అవనిగడ్డ, మే 20: అవనిగడ్డ పంచాయతి సమితిలోని చోడవరం గ్రామంలో 20 వేల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనానికి రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామంత్రి శ్రీ పమిడిపాటి వెంకట్రావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

సమితి అధ్యక్షులు శ్రీ మండలి వెంకట స్వాగతం పలికారు. సభకు జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సర్పంచి శ్రీ తాడిగడప్ప కృష్ణమూర్తి స్వాగత సత్రం సమర్పించారు.

నాగాయలంకనుంచి సొర్లగొంది కి నిర్మించబడుతున్న రహదారిని మంత్రి పరిశీలించారు.

గుడివాడ—నాగాయలంక రోడ్డు కొత్త పాలెంపరకు నిర్మాణంలో వున్నదని, ఏటి నౌకాగమనకు ఈ ఏడాది నిర్మాణం చేయడానికి అంచనాలు సిద్ధం చేయబడినాయని ఆయన చెప్పారు.

నాగాయతిప్పలో రు. 15 వేలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనానికి శ్రీ వెంకట్రావు ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ మండలి వెంకటస్వామి అధ్యక్షత వహించారు. పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రసంగించారు.

శ్రీ యార్లగడ్డ సోమశేఖరప్రసాద్ స్వాగతం చెప్పారు.

నాగాయలంక పంచాయతి వారు మంత్రిని సన్మానించారు. సర్పంచు శ్రీ ఉప్పల కుటుంబయ్య స్వాగత సత్రం సమర్పించారు.

మంత్రి వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కేశవరావు, బి. డి. ఒ. శ్రీ పి. చార్లెస్ తహసిల్దార్ శ్రీ కె. గంగాధరశాస్త్రి ప్రభృతులు వున్నారు.

—:o:—

లేనిబడికి భవనం

తిరుపతి, మే 20: ఇక్కడికి సమీపంలోని లాల్‌బహదూర్‌నగర్‌లో పాఠశాల లేకపోయినా నిర్మించబడిన స్కూలు భవనానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు ప్రారంభోత్సవం జరిపారు.

భవనం లేకుండా పాటశాల ఉండటం సాధారణంగా ప్రజలకు తెలుసు. కాని పాటశాల లేకున్నా స్కూలు భవనం ఉండటం మనేది ప్రజలకు తెలియదు. అసాధారణము, ఆశ్చర్యకరము అయిన ఈ పరిస్థితి ఇక్కడనే చూస్తున్నాము అని మంత్రి అన్నారు.

ఎం. రెడ్డిపల్లి పంచాయతి, ప్రకాశం శత జయంత్యుత్సవ సంఘం, లాల్‌బహదూర్‌నగర్ సంఘం సభ్యుల సహాయంతోను, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం చేసనల్ సర్వీస్ విద్యార్థుల సహకారంతోను ఈ స్కూలు భవనాన్ని కట్టించింది.

ఈ స్కూలు భవన నిర్మాణానికి బాధ్యులైన వారి కృషిని ప్రశంసిస్తూ లాల్‌బహదూర్‌నగర్‌కు వచ్చే సంవత్సరం స్కూలు తప్పకుండా వస్తుందని మంత్రి చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుండి ఇక్కడ స్కూలును ప్రారంభించేందుకు ఏర్పాటుచేయవలసినదిగా ఆయన డి.యి.ఒ. కు సలహా ఇచ్చారు.

శ్రీయుతులు చంద్రశేఖరయ్య, రామకృష్ణ కూడా ప్రసంగించారు. స్వ.వి.

జంట నగరాలలో ధరలు పెరుగుదల

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, మే 20 : రాజధానిలకి ఆహార ధాన్యాల ధరలు పెరుగుట నుంచి ఇంకా తరిగి, పౌరుల బాధలను హెచ్చు చేస్తున్నాయి.

బియ్యం ధర— ముతకలు, సన్నాలు కూడా— జంటనగరాలలో మార్కెట్‌లలో ఉస్మాన్‌గంజ్, మండీ మార్కెట్‌లో నుంచి కిలోకు 15 నుంచి 20 పైసలకు పెరిగాయి.

ఒక ప్రయివేటు డీలరు కథనం ప్రకారం గూడ్సు రైళ్లు సదుదానికి అధికారులు శ్రద్ధ తీసుకున్నప్పటికి, లారీ యజమానులు సమ్మెలు మీద మీద రైళ్ల సమ్మె ప్రభావం హెచ్చుగా కలదన్నారు. ప్రయివేటు డీలర్ల వద్ద నిల్వలు చాలా స్వల్పమన్నారు.

నబ్బులు, మామిడాలు రకాల వాని ధర విపరీతంగా పెరిగింది. అసలు ఇవి పాత బస్తీ చిల్లర దుకాణాలలో కనిపించడం లేదు.

గన్నవరంలో ధరలు

గన్నవరం, మే 20 : గన్నవరం తాలూకాలో బియ్యం ధర నానాటికీ పెరిగి తున్నది. నేడు కిలో అక్కుళ్ల బియ్యం రు. 1—80 వరకు బజారులో అమ్ముతున్నారని ప్రజలు ఆందోళన వెలిబుచ్చుతున్నారు.

కొన్నేళ్ల క్రిందట ఏడు దుకాణాలలో కలిపి తాలూకాలకి 39 చౌక బుకాయింపులు జిల్లా కలెక్టరు శ్రీ కె.ఆర్. వేణుగోపాల్ మంజూరు చేశారని, హరిజన కీలరు అన్నారు. 3 వేల వరకు అప్పులు మంజూరు చేశారని, తహసిల్‌దారు శ్రీ కె. సీతారామయ్య నేడిక్కడ చెప్పారు. 'సి' కార్డు వారికి నెలకు 10 కిలోల బియ్యం, ఎ. బి. కార్డులకు తలా కిలో పంచదార, సి. కార్డు వారికి 2 కిలోల పంచదార, కిటాసు బట్టీ గోధుమలు అందజేస్తున్నామని, గన్నవరంలో ఎ. కార్డుకు 1 కిలో బి. కార్డుకు 2 కిలోలు సి. కార్డుకు 4 కిలోల పంచదార ఇస్తున్నామని ఆయన చెప్పారు. గన్నవరంలో వివిధ కార్యాలయాలలో రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు సుమారు 8 వందల మంది ఉంటున్నారు. వారిలో ఎ కార్డు ఉన్నవారు ఎవరూ లేరని అధిక ధరలకు బియ్యం కొనుగోలు చేయలేక బాధపడుతున్నామని ఉద్యోగులను ప్రత్యేకంగా కోటా నిర్వాటుచేయాలని ఎన్.జి.ఒ. ల సంఘ కార్యదర్శి శ్రీ ఎం. టి. దాస్ తెలియజేశారు.

—:o:—

రాష్ట్ర జనసంఘం కార్యవర్గ సభ్యులు

కాకినాడ, మే 20 : రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. వి. ఎస్. రాజు ఈ క్రింది వారిని రాష్ట్రకార్యవర్గ సభ్యులుగా నియమించారు. శ్రీయుతులు జూపూడి యజ్ఞనారాయణ, పి. వి. చలపతిరావు, ఎస్. ఎస్. ఎస్. రెడ్డి నారాణసి సూర్యనారాయణమూర్తి, పి. రాజగోపాల్, కె. ఎల్. నరసింహారావు, వై. ఎస్. కె. సీతాపతిరావు, కె. కృష్ణమోహనరావు, బాయవరప్పారావు, ఎ. నారాయణగౌడ్, జి. సత్యనారాయణ, బి. వరదారెడ్డి, కె. వెంకటేశ్వర్లు, ఎ. కుప్పస్వామి, జి. వరందారెడ్డి, వై. సి. రంగారెడ్డి, కె. శంకరరెడ్డి, బి. సుబ్బారాయుడు ఎస్. విరూపాక్షిరెడ్డి, సి. రంగశాయి, భీమశంకరరావు, భగవాన్‌రావు, బి. కిషన్‌రెడ్డి, ఎల్. ఎస్. రాజు, వి. శ్రీరాములు, డి. కోటేశ్వరరావు, చగన్‌లాల్ నిజయవర్గీయు, కె. వాగేశ్వరరావు ఎం. నారాయణదాస్, శ్రీమతి బి. రమాదేవి.

—:o:—

టెలిఫోన్ ట్రాఫిక్ ఉద్యోగుల కార్యవర్గం

విజయవాడ, మే 20 : అఖిలభారత టెలిఫోన్ ట్రాఫిక్ ఉద్యోగుల సంఘం ఆంధ్ర సర్కిల్ నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికయినారు: అధ్యక్షులు శ్రీ బి. పేర్రాజు ఉపాధ్యక్షులు శ్రీ వి. గోపాలగోపాల్, సర్కిల్ కార్యదర్శి శ్రీ ఎ. సాంబశివుడు, సహాయ కార్యదర్శులు శ్రీ పొచి. పి.రావ్, పి. వెంకటస్వామి, కోశాధికారి శ్రీ ఎస్. సుబ్బారావు, నిర్మాణ కార్యదర్శులు శ్రీ పి. దక్షిణామూర్తి శ్రీ ఎస్. ఎస్. మూర్తి.

—:o:—

ఆనువంశిక అధికార్ల అలక్ష్యం

బందరు, మే 20 : లారీ ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి విషయంలో స్థానికంగా వున్న పోలీసులకు తెలియజేసేందుకు ప్రభుత్వ ఆనువంశిక అధికారులకు మూడురోజులు పట్టిన ఉదంతం బయటపడింది.

ఉయ్యూరుస్టేషను హద్దులలో జరిగిన లారీ ప్రమాదంలో తీవ్ర గాయాలకులోనైన వ్యక్తిని ఇక్కడ ప్రభుత్వ ఆనువంశికతో చేర్చారని, ఈ వ్యక్తి 14 వ తేదీరాత్రి చనిపోగా శవాన్ని శవాలగదిలోచేర్చి, 17 వ తేదీ ఆనువంశిక అధికారులు పోలీసులకు తెలియచేశారని తెలియవచ్చింది. స్వ. వి.

—:o:—

తమిళనాడు మెడికల్ కాలేజీలలో సీట్ల సంఖ్య

మద్రాసు, మే 20: తమిళనాడు మెడికల్ కాలేజిల సీట్లు, డాక్టరు మొదలియార్ కమిటీ సూచించినట్లు ఈ ఏడాది తగ్గించారు. రాష్ట్రంలోని 8 మెడికల్ కాలేజిలలోను 1015 సీట్లు ఉన్నాయి. మంత్రివర్గం చేసిన ఈ నిర్ణయాలను ఆరోగ్య మంత్రి శ్రీ అంబజగన్ విలేకరులకు చెప్పారు.

కమతాల పరిమితి చట్టం సవరణ

హైదరాబాద్, మే 20 : కమతాల పరిమితి చట్టం మేరకు భూమిని ఉచితంగా స్వాధీన పరచవలసియున్న భూస్వాములకు నిలుకట్టలందదానికి ఆంధ్రప్రదేశ్ కమతాల పరిమితి చట్టాన్ని సవరిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం రావు ఈ విషయం పత్రికా విలేకరులకు చెప్పారు. మీరులు భూములు సంపాదించుటకు భూస్వాముల అనుమతించే సమస్యలేదన్నారు అలాచేస్తే బినామీలూదేనీలు తలఎత్తుతాయని, అక్కడ్యం దెబ్బతింటుందని అన్నారు. కొన్ని ప్రాంతాలలో హరిజనులకు ఇళ్లస్థలాలు ఇవ్వడానికి భూస్వాములు ముందుకు వస్తున్నారే. అయితే అలాంటి నిర్ణయాలు ప్రస్తుత చట్టం అనుమతించదు. అలాంటి స్వాధీనాలను అనుమతించడానికి ఈ సవరణను ఉద్దేశించారు.

—:o:—

భోపాల్, మే 20 : స్థానిక కళాశాలల విద్యార్థులు సభ జరిపి రైల్వే సమ్మె విరమణ జరగాలని తీర్మానించారు.

రాజమండ్రికి జూనియర్ కళాశాల కొరత

రాజమండ్రి, మే 20 : సుమారు 2 లక్షల జనాభాగల రాజమండ్రి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వలన 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు, తల్లిదండ్రులు అనేక యిబ్బందులకు లోనవుతున్నారు. దీనికి 1969లో రాజమండ్రిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభించబడినప్పటికీ, పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులు కూడ అప్పట్లోనే ప్రారంభించటంవలన పరి అయిన వసతి సౌకర్యాలు లేక ఆ కళాశాల మూసివేయడం జరిగింది. అప్పటినుంచి నేటి వరకు ఇక్కడ ప్రభుత్వ జూనియర్ కళాశాల పునరుద్ధరింపబడలేదు. అయితే అప్పటికే ఒక ప్రయివేటు జూనియర్ కళాశాల ప్రారంభించబడి ఉన్నా, అక్కడ ప్రభుత్వ కళాశాల కంటే ఫీజు ఎక్కువ కావటంవల్లనూ, పూర్తంటికీ ఒకే కాలేజి కావటంవలన కొందరికి సీట్లు దొరకక యిబ్బందిపడటం కూడా జరిగింది. ఆ పరిస్థితులలో స్థానిక ఆంధ్ర కేసరి యువజన సమితివారు సబ్జెక్టులలో మరొక జూనియర్ కళాశాల ప్రారంభించవలసిన అవసరతను గుర్తించి, 1972లో ఆంధ్ర కేసరి శత జయంతి ఉత్సవాల సందర్భంగా కళాశాలను స్థాపించి, దానిని ఆంధ్ర ఎడ్యుకేషనల్ చారిటీస్ ట్రస్టువారికి అప్పగించారు.

ఈ ట్రస్టు 1972—73 అనగా ఒక సంవత్సరం ప్రభుత్వ కళాశాలతో సమానంగా ఫీజు తీసుకుంటూ నడిపారు.

ప్రభుత్వ కళాశాలతో సమానంగా కేవలం 35 రూపాయలు మాత్రమే ఫీజు తీసుకుంటూ కళాశాల నడపటం సాధ్యంకాదని భావించి ట్రస్టువారు ఫీజు పెంచడానికి ఆలోచన చేయగా, సమితివారు అందుకు అంగీకరించక 1973లో కళాశాల నడిపే బాధ్యత తీసుకుంది. త్వరలోనే ఇంగ్లీషు మీడియం తరగతులు ప్రారంభించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. కళాశాలను ప్రభుత్వానికి ఒప్పగించడానికి కూడా కళాశాల మేనేజిమెంటు తమ అంగీకారాన్ని ప్రభుత్వానికి తెలియజేసింది. సమితి వ్యవస్థాపకులు శ్రీ యాదగిరి శ్రీ రామనరసింహారావు యిటీవల రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరికి ఢిల్లీలో వినతిపత్రం సమర్పించి, ఈ కళాశాల నడిపే బాధ్యతను రాష్ట్రప్రభుత్వము స్వీకరించే ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు. ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి పేరు మీద ఆంధ్రప్రదేశ్‌లో ఒక కళాశాల నడుపబడుతున్నందుకు రాష్ట్రపతి తమ సంతోషం వ్యక్తపరిచి, వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్రప్రభుత్వానికి సిఫారసు చేశారుట. కనుక రాష్ట్రప్రభుత్వము వెంటనే ఈ కళాశాలను స్వాధీనం చేసుకోవలసిందిగా సమితి యిటీవల కళాశాలలో జరిగిన సమావేశంలో విజ్ఞప్తి చేసింది. స్వ.వి.

—:o:—

విగ్రహాల చోరీ : నేరస్తుని అరెస్టు

మలంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, మే 20 : వెంటిలేటరు ద్వారా రిమైర్లు బిల్లా జడ్డి ఇంట దొంగ ప్రవేశించి నటరాజ, కృష్ణ, గణపతి వెండి విగ్రహాలను అపహరించాడు. చాదర్‌ఘాట్ బ్రిడ్జి పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు.

సత్యనారాయణ అనే పేరస్తుని అరెస్టుచేసి మొత్తం చోరీ ఆస్తిని పట్టుకున్నారు.

డివిజనల్ డిటెక్టివ్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. రమణారెడ్డి సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆశీర్వాదం లోద్దాటులో చేస్తున్నని అరెస్టు చేశారు. డిప్యూటీ కమిషనర్ శ్రీ పి. జగన్మోహన్ పర్యవేక్షించారు.

—:o:—

వివాహము

గుంటూరు, మే 20 : శ్రీ కొత్త మాధవరావు కుమారుడు వి. ఈశ్వరకృష్ణకు శ్రీ చామర్తి సుబ్బారావుగారి కుమార్తె వి. క్రిష్ణ కుమారికి 15వ తేదీరాత్రి స్థానిక కన్యకా పరమేశ్వరి సత్రంలో వివాహం జరిగింది. బంధుమిత్రులు పెక్కుమంది నూతన వధూవరులను ఆశీర్వదించారు.

చల్లపల్లిలో కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకిశాఖ

బందరు, మే 20 : చల్లపల్లిలో కృష్ణా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు శాఖను రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి శ్రీ పమిడిపాటి వెంకట్రావు ప్రారంభోత్సవంచేశారు. సభకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షులు వహించారు.

శ్రీ డి. జి. సుధాకరరావు బ్యాంకు రిపోర్టు స్వాగతం చెప్పారు. ఈ బ్యాంకు డిపాజిట్ల రూపేణ 70 లక్షల రూపాయలు పుట్టాయని, సేవ్ డిపాజిట్‌లాన్స్ ఏర్పాటు చేశామని అధికారి అన్నారు.

గత ఏడాది ఈ ప్రాంతం రైతులకు మూడుకోట్ల రూపాయలుమేరకు అప్పులు లుబ్ధాలు యిచ్చామన్నారు. మంత్రి శ్రీ వెంకట్రావు మాట్లాడుతూ బ్యాంకింగ్ సౌకర్యాలు ప్రజలు వినియోగించుకోవాలని ప్రజలకు చెప్పారు. సహకార రంగంద్వారా అన్ని వర్గములు వారికి అనేక సదుపాయాలు అందుతున్నాయని, అందులో వున్న వారికి మాత్రమే కాకుండా అందరికీ అవసరమని చెప్పారు. శ్రీయుతులు కనుమూరి సోమేశ్వరరావు ఎం. ఎల్. సి. పక్కిపాటి బాబూరావు, దుగ్గిరాల భద్రప్రసాదరావు, కొడాలి ప్రభాకరరావు మాట్లాడారు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. స్వ.వి.



PHILIPS TRANSISTOR BAHADUR DELUXE II

మీరు చేయవలసిన విధానము :

1. మెడిమిక్స్ అను ఔషధ సబ్బును కొనండి
2. మెడిమిక్స్ అను పదము M-E-D-I-M-I-X అను ఏడు ఇంగ్లీషు అక్షరములతో చేరియున్నది.
3. ఒక్కొక్క సోపు ప్యాకెట్ MEDIMIX అను పదమునందుగల ఒక్క ఇంగ్లీషు అక్షరము కలిగియుండును.
4. MEDIMIX అను పదమును పూర్తిచేయుటకు కావలసిన అక్షరములను సమకూర్చవలయును.
5. ఈ ఏడు అక్షరములతో MEDIMIX అను పదమును పూర్తి చేయగలిగినపుడు ఈ అక్షరములతో కూర్చిన ఎంట్రీని రిజిస్టరు తపాలులో ఈ క్రింది అడ్రసుకు పంపవలయును.

CHOLAYIL PHARMACEUTICALS
1, Palayakata St, Madras-600023.

6. ఈ స్కీము 30-6-74 వరకు అమలులో నుండును.
7. ప్రతియొక్క సరియైన ఎంట్రీకి ఒక ఫిలిప్స్ ట్రాన్సిస్టరు PHILIPS BAHADUR DELUXE II ఉచితముగా యివ్వబడును.
8. ఇందుసుగూర్చి పుత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.
9. చోలయిల్ ఫార్మక్యూటికల్స్ వారి నిర్ణయమే ఈ స్కీముకు తుది నిర్ణయమగును.

మెడిమిక్స్ ఔషధ సబ్బు
తయారుచేయువారినుండి.
వివరములకు మా డీలర్స్ ద్వారా విచారింపుడు.

ఒక్క బినాకా టూప్ మాత్రమే మీకు
సంపూర్ణమైన నోటి రక్షణ
నిస్తుంది

బినాకా టూప్‌లోని ప్రత్యేకమైన పదార్థం ఎలా పని చేస్తుందో చూడండి

ఒక గాజు గిన్నెను తీసుకుని అందులో నీరు పోయండి ఆ నీటితో పొడి చేసిన కొద్దిగ లేత రంగు పొడరను ఎలకరించండి.

బినాకా టూప్‌ను కొంచము నీటిలో కలిపి ఈ ద్రావకము యొక్క ఒక బొట్టును గాజు గిన్నె మధ్యలో వెయ్యండి.

మీ మటుకు మీరే చూడండి. ఎంత వేగంగా బినాకా టూప్ అన్ని వైపులకు వ్యాపిస్తుందో...మలినమును విడగొట్టి, స్వచ్ఛమైన, తటస్థమైన ఉపరితలాన్ని కల్పిస్తుందో!

బినాకా టూప్ మీ నోటిలో ఈ విధంగా పని చేస్తుంది—దీనిలోని ప్రత్యేకమైన పదార్థం తక్షణం మీ నోటిలో అన్ని మూలలకు చొచ్చుకుని పోతుంది...దంతక్షయ కారకములైన సూక్ష్మ జీవులను నిర్మూలించటానికి...దుర్వాసనను తొలిగించటానికి...మీకు సంపూర్ణమైన నోటి రక్షణ నివ్వటానికి.

బినాకా® టూప్ టూత్‌పేస్ట్
సంపూర్ణమైన నోటి రక్షణకు

ARMS-CBT-14-140-TL

ఒక సీబా ఉత్పత్తి



రుచినిచ్చే విల్స్ ఫ్లేక్‌కై సమయమిది

నాణ్యతయే ప్రధానం. విల్స్ ఫ్లేక్ ప్రశస్తమైన, పరిపూర్ణత పొందిన పద్ధతియా పొగాకులతో, మీకు సంతృప్తి నిచ్చేలా రుచిగా తయారు చేయబడింది. పూర్తిగా అంద జేసే ఫిల్టర్‌తో. అందువల్లనే విల్స్ ఫ్లేక్ విశేష.

గరిష్ట ధర
రు 2.50కి 20; రు 1.25కి 10
స్థానిక పన్నుల సమనరించి

రుచినిచ్చే విల్స్‌ఫ్లేక్
ఇప్పుడు ఎంతో బాగాచెల్లేది కూడా!

ఐ.టి.సి. లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన తయారి

WIFF 7634-IRI

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.